

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
ఆదివారం | నవంబర్ 26, 2023 | www.navatelangana.com

'పశ్చిమ'లో పహిల్వాన్ ఎవరు..?

'దాస్యం' వర్సెస్ 'నాయిని' ఉత్కంఠభరితమైన పోటీ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి





వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్య ద్విముఖ పోటీ నెలకొంది. వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి మరోమారు బిఆర్ఎస్ అభ్యర్థిగా రంగంలోకి దిగిన దాస్యం వినయ్‌భాస్కర్‌ను కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి ఢీ కొంటున్నారు. నియోజకవర్గంలో విద్యార్థులు, యువత, నిరుద్యోగులు, ఉద్యోగులు అధికంగా వుండడంతో ఇక్కడ ప్రచారం ఆషామాషీ కాదు. వాళ్లను ప్రసన్నం చేసుకోవడం కూడా కష్టతరమే. పోలింగ్ స్వల్పంగా జరుగుతుండడం కూడా అభ్యర్థులకు ఇబ్బందికరంగా వుంది. 2009లో తొలిసారి టిఆర్ఎస్ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన 'దాస్యం' వరుసగా 2010 ఉప ఎన్నికతో పాటు 2014, 2018లోనూ విజయం సాధించారు. నాలుగుసార్లు విజయం సాధించిన 'దాస్యం'కు ఈసారి ఎన్నికలు ప్రతిష్టాత్మ కంగా మారాయి. ఈసారి పోటీ వీరిద్దరి మధ్య హెూరాహెూరీగా సాగుతుంది. ఇప్పటికీ ఇద్దరు అభ్యర్థులు తమ ప్రచారాన్ని ప తాకస్థాయికి తీసుకుపోయారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు హెూరాహెూరీగా తలపడుతున్నా యి. ఈ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 14 సార్లు ఎన్నికలు జరగ్గా టిఆర్ఎస్ 5 సార్లు, కాంగ్రెస్ పార్టీ 3 సార్లు, టిడిపి 3 సార్లు, బిజెపి 1, పిడిఎఫ్ 2 సార్లు ఈ నియోజకవర్గంలో విజయం సాధించాయి. అత్యధికంగా ఈ నియోజకవర్గంలో టిఆర్ఎస్ ఎక్కువసార్లు విజయం సాధించింది. తెలంగాణ ఉద్యమానికి కేంద్రంగా హన్మకొండ నగరం కీలకపాత్ర పోషించడమే ఇందుకు కారణంగా రాజకీయ పరిశీలకులు చెబుతారు. 15 ఏండ్ల తెలంగాణ ఉద్యమం, 10 ఏళ్ల బిఆర్ఎస్ సర్కార్ నేపథ్యంలో ఈ తా జా ఎన్నికలు రసవత్తరంగా జరిగే అవకాశం కనిపిస్తుంది. టిడిపితో రాజకీయారంగేట్రం చేసిన దాస్యం వినయ్‌భాస్కర్ తొలిసా రి 2004లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి ఓడిపోయారు. నాడు టిఆర్ఎస్ అభ్యర్థి మందాడి సత్యనారాయణరెడ్డి, 'దాస్యం'పై 3,142 ఓట్ల స్వల్ప మెజారిటీతో గెలిచారు.

వరుసగా నాలుగుసార్లు..

ఇండిపెండెంట్‌గా ఓడిపోయిన 'దాస్యం' తదనంతరం టిఆర్ఎస్‌లో చేరి కీలక పాత్ర పోషించారు. ఈ క్రమంలో 2009లో టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి కొండపల్లి దయాసాగర్‌రావుపై 6,684 ఓట్ల మెజార్టీతో గెలిచారు. ఇదే క్రమంలో పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి 2010లో జరిగిన ఉప ఎన్నికల్లో పోటీ చేసి మరోమారు కాంగ్రెస్ ప్రత్యర్థి కొండపల్లి దయాసాగర్‌రావుపై 67 వేల 524 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. 2014లో జరిగిన ఎన్నికల్లో 'దాస్యం' తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి ఎర్రబెల్లి స్వర్ణపై 56 వేల 304 ఓట్ల భారీ మెజార్టీతో గెలిపారు. 2018లో జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన 'దాస్యం', తన సమీప టిడిపి ప్రత్యర్థి రేవూరి ప్రకాశ్‌రెడ్డిపై 36 వేల 451 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 'దాస్యం' నాలుగు ఎన్నికల్లో వరుసగా విజయం సాధించడం గమనార్హం.ఇప్పటివరకు 2010 ఉప ఎన్నికల్లో 67వేల524 ఓట్ల భారీ మెజార్టీ సాధించడం విశేషం. ఇదిలావుంటే ఆఎన్నికల నుండి వరుసగా మెజార్టీ తగ్గుతూ వస్తుంది.

'నాయిని'పై సానుభూతి..

కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డికి గతంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకపోవడం తెలిసిందే. పార్టీకి విధేయుడిగా పార్టీ మారకుండా కాంగ్రెస్‌లోనే కొనసాగిన 'నాయిని'కి ఎట్టకేలకు పార్టీ టికెట్ దక్కడంతో ప్రజల్లో కొంత సానుభూతి వ్యక్తమవుతుంది. ఇక్కడి నుండి కాంగ్రెస్ టికెట్‌నాశించి భంగపడ్డ జంగా రాఘవరెడ్డి ఎట్టకేలకు తన నామినేషన్ ఉపసంహరించుకొని 'నాయిని' విజయం కోసం కృషి చేస్తానని ప్రకటించడం కొసమెరుపు. కాంగ్రెస్ పార్టీ నేతలు ఐక్యంగా ప్రచారం చేస్తుండడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. నియోజకవర్గంలో విద్యాధికులు అధికంగా వుండడం, నిరుద్యోగులు, యువత పెద్ద మొత్తంలో ఓటర్లుగా వుండడంతో ఈసారి విజయంపై ఎవరికి వారు ధీమాతో వున్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన హన్మకొండలో విద్యార్థులు, యువత చైతన్యంతో వుంటారన్న విషయం విదితమే. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వంపై వున్న వ్యతిరేకత 'నాయిని'కి అనుకూలంగా మారే అవకాశాలున్నాయి. అంతేకాకుండా ఉద్యోగాల భర్తీలో జరిగిన తాత్సారం, టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకులు బిఆర్ఎస్ ప్రతిష్టను మంటకలిపాయి. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికల్లో ఇవే ప్రచారాస్త్రాలుగా మారడం గమనార్హం. కాంగ్రెస్ పార్టీ ఏకంగా జాబ్ ఛార్ట్‌ను ప్రకటించి విద్యార్థుల్లో, నిరుద్యోగుల్లో ఆశలు పెంచింది. దీంతో కాంగ్రెస్ పార్టీ దృఢమైన నమ్మకంతో ప్రచారం చేస్తుంది. ఏదేమైనా ఇక్కడ జరిగే ద్విముఖ పోటీ ఆసక్తికరంగా మారింది.

కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోతారు

కరెంటు కావాలా..? కాంగ్రెస్ కావాలా..?

అభివృద్ధి సంక్షేమంలో అగ్రభాగాన పాలకుర్తి

మంత్రి హరీష్ రావు



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రజలను మరో మారు మోసం చేసేందుకు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో ప్రజల ముందుకు వస్తుందని, ఆరు గ్యారెంటీలను నమ్మి ప్రజలు మోసపోకూడదని మంత్రి హరీష్ రావు ప్రజలకు పిలుపు నిచ్చారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పాలకుర్తిలో ఏర్పాటు చేసిన రోడ్డు షో కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు, జనగామ జిల్లా జెడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డిలతో కలిసి హరీష్ రావు మాట్లాడుతూ మోసం చేసే కాంగ్రెస్‌ని నమ్మితే గోసపడతారని తెలిపారు. అమలు కానీ ఆరు గ్యారెంటీలతో రిస్క్ అవసరం లేదని, ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపించు కోవాలని కోరారు. కరోనా కష్టకాలంలో తలలో నాలుకగా ఉన్న దయాకర్ రావు కావాలా..? డబ్బు కట్టలతో వస్తున్న ఎన్నారైలు కావాలా..? ప్రజలు తెలుసుకోవాలని సూచించారు. 30న జరిగే సాధారణ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని, దయాకర్ రావును అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపు నిచ్చారు. వ్యవసాయ రంగానికి 24 గంటల నాణ్యమైన కరెంటును అందిస్తున్నామని, బీఆర్ఎస్ అందించే కరెంటు కావాలా..? రైతులను మోసం చేసే కాంగ్రెస్ కావాలా..? ప్రజలు తెలుసుకోవాలని సూచించారు. అభివృద్ధి సంక్షేమంలో పాలకుర్తి అగ్రభాగాన నిలిచిందన్నారు. రైతులకు 75% రుణమాఫీ జరిగిందని, ఎన్నికల కమిషన్ అనుమతిస్తే 25 శాతం రుణమాఫీని త్వరలోనే వడ్డీతో సహా అందిస్తామని తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయన్నారు. అంతకు ముందు బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలు డబ్బు వాయిద్యాలు బోనాలు బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు.

70 వేల మెజారిటీతో విజయం సాధిస్తా
బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి దయాకర్ రావు

ప్రజల ఆశీర్వాదంతో ప్రజల అండదండలతో 70 వేల మెజారిటీతో విజయం సాధించి, పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు సేవలు అందిస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మోసం చేసే గుణం అబద్దాలు ఆడే తత్వం తన వద్ద లేదని స్పష్టం చేశారు. అందుకే ప్రజలు ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా గెలిపించుకున్నారని తెలిపారు. సీఎం ఆశీస్సులతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని తెలిపారు. కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని, కాంగ్రెస్ మోసాలను ప్రజలు నమ్మవద్దని కోరారు. 70 వేల మెజారిటీతో ప్రజలు గెలిపించుకుంటారని మంత్రి హరీష్ రావుకు హామీ ఇస్తున్నానని, మెజారిటీ కోసం కార్యకర్తలు కష్టపడి పని చేయాలని పిలుపు నిచ్చారు.

మిగతా 2లో...

ఈ నెల 28 సాయంత్రం 5 గంటల్లోపే ప్రచారం

జిల్లా ఎన్నికల అధికారి పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం ఈ నెల 28 సాయం త్రం 5 గంటలలోగా ప్రచారాలు నిలిపివేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పీ.ప్రావీణ్య అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఓటర్ గుర్తింపు కార్డులు పంపిణీ, ఓటర్ స్లిప్స్, పోలింగ్ డే రోజు 90 నిమిషాల ముందు మార్క్ పోల్ నిర్వహణ, కౌంటింగ్ ప్రక్రియ, ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుటలో తీసుకురావాల్సిన గుర్తింపు కార్డులు సంబంధిత విషయాలపై వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు స్వేచ్ఛాయుత ప్రశాంత పారదర్శక వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుం టున్నామని ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పారదర్శ కంగా జరిగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని అన్నారు.రాజకీయ పార్టీల ప్రతి నిధులు, అభ్యర్థులు పార్టీలు ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి రోజు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటలలోగా ప్రచారం చేసుకో వాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే నిబంధనల మేరకు చర్యలు తీసుకో వడం జరుగుతుందన్నారు. ఈనెల 28వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ప్రచారాలు నిలిపివేయాలని చెప్పా రు. ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ 98శాతం శాతం పంపిణీ పూర్తి చేసామని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 756012 ఓటర్లకు పూర్తిస్థాయిలో ఓటర్లకు సంబంధిత.....

మిగతా 2లో...

కోటి రూపాయల నగదును పట్టివేత



2లో...

కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి

- ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క



7లో...

ఈనెల 28న నగరానికి కేసీఆర్



2లో...

అనుదినం... జనస్వరం

2

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదివారం నవంబర్ 26, 2023 www.navatelangana.com

కోటి రూపాయల నగదు పట్టివేత

సిఐ వై.సత్యనారాయణ

నవతెలంగాణ-తొర్రూరు

మమహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొరూరు డివిజన్ కేంద్రంలో ఇన్నోవాలో తరలిస్తున్న కోటి రూపాయలను శనివారం పోలీసులు పట్టుకున్నారు. స్థానిక సీఐ వై సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా వాస్తవ్యులు వెన్ను రామకృష్ణ, వెన్ను వేణు గగన్ లు ఇన్నోవాలో తరలిస్తుండగా తొర్రూరులో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా డబ్బులు దొరికాయాన్ని తెలిపారు. ఇవి కాంగ్రెస్ పార్టీకి చెందిన డబ్బులుగా గుర్తించి ముగ్గురిపై కేసు నమోదు చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకొని వాహనాన్ని సీజ్ చేసి, డబ్బులను ఎన్నికల అధికారులకు అందజేశామని ఆయన తెలిపారు. ఎన్నికల సమయం కాబట్టి ఇంత పెద్ద మొత్తంలో డబ్బు దొరకడంతో అధికారులు మరింత అప్రమత్తమయ్యారు.

ఈనెల 28 సాయంత్రం 5 గంటల్లోపే....

(మొదటి పేజీ తరువాయి)

బిఎల్ఓల ద్వారా ఓటర్ ఇన్ఫర్మేషన్ సమాచార స్లిప్స్ పంపిణీ చేశామని వివరించారు.పోలింగ్ డే రోజు పోలింగ్ ప్రారంభానికి ముందు 90 నిమిషాలు మార్క్‌పోల్ నిర్వహిం చాలని మార్క్ పోల్ ని ర్వహణ అనంతరం ఎన్నికల ఏజెంట్ల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు సీల్ చేసేవరకు తప్పనిసరిగా ఉండాలని వెల్లడించారు. ఈవీఎం మిషన్స్ పోలింగ్ డే రోజు పొరపాటున మరమ్మత్తులకు గురైన పక్షంలో పోలింగ్ కు ఎటువంటి అంతరాయం కలుగకుండా రిజర్వ్‌డ్‌లో ఉన్న ఈవీఎంలతో పోలింగ్ నిర్వ హించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

ఓటుకు గుర్తింపుకార్డు తప్పనిసరి ....

ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి ఓటరు వెంట ఉండాలని చెప్పారు. ఓటరు తప్పనిసరిగా ఫొటోతో కూడిన గుర్తింపు పత్రం ఉండాల్సిందేనని లేకుంటే ఓటు వేయడానికి ఎన్నికల అధికారులు అనుమతించరని చెప్పారు. ఎన్నికల సిబ్బంది ఇంటింటా పంపిణీ చేసే ఫొటోతో కూడిన ఓటరు చీటీ కేవలం పోలింగ్ కేంద్రం, ఓటర్ల జాబితాలో క్రమ సంఖ్యతో కూడిన సమాచారం కోసం మాత్రమేనని అన్నారు .ప్రత్యేక వైకల్యం కలిగిన దివ్యాంగులైతే కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డును చూపించి కూడా ఓటు వేసే అవకాశం ఉందని చెప్పారు. అనుమతించిన పత్రాలు గురించి వివరిస్తూ ఓటరు ఫొటో గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, ఉపాధిహామీ జాబ్ కార్డు, ఫొటోతో కూడిన బ్యాంకు/తపాలా ఖాతా పుస్తకం, డ్రైవింగ్ లైసెన్సు, పాన్ కార్డు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసే ఆరోగ్య బీమా స్మార్టు కార్డు, ఎన్.పీవర్.ఆర్. కింద ఆర్టీఐ జారీ చేసిన స్మార్ట్ కార్డు, భారతీయ పాస్ పోర్టు, ఫొటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యో గులకు జారీ చేసే ఫొటోతో కూడిన గుర్తింపు కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేసే, అధికారి క గుర్తింపు కార్డు ప్రత్యేక వైకల్యం కలిగిన దివ్యాంగులకు కేంద్ర న్యాయ సాధికారిత మంత్రి త్వ శాఖ జారీ చేసే యూనిక్ డిజిటల్ గుర్తింపు కార్డులని తెలిపారు.ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోతారు..

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదేవి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పసునూరి నవీన్, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాసరావు, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, మాజీ ఎంపీపీ వర్రె ఎల్లయ్యయాదవ్, జీసిసి మాజీ చైర్మన్ ధరావత్ మోహన్ గాంధీ నాయక్, మాజీ సైనిక అధికారి డాక్టర్ కల్నల్ బిక్షపతి, నాయకులు ఎర్రంరెడ్డి తిరుపతి రెడ్డి, బక్క నాగరాజు, నియోజకవర్గంలోని ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సిద్దిపేటను మించిన అభివృద్ధి జరిగింది

మానుకోట రోడ్ షోలో మంత్రి హరీష్ రావు

నవతెలంగాణ-మహబూబాబాద్

సిద్దిపేటకు మించి మానుకోటలో అభివృద్ధి జరిగిందని మంత్రి హరీష్ రావు అన్నారు. శనివారం మహబూబాబాద్‌లో మంత్రి హరీష్ రావు రోడ్ షో నిర్వహించారు. తొలుత పొరపాటుగా ఆయన హెలికాప్టర్ గూడూరు మండల కేంద్రంలో దిగగా అక్కడి నుంచి కారులో మానుకోటకు చేరుకున్నారు. మానుకోటలో ఎన్టీఆర్ స్టేడియం నుంచి వివేకానంద సెంటర్ మీదుగా మానుకోటలో కలియ తిరిగి తహసీల్దార్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో మాట్లాడారు టిఆర్ఎస్ సభలు జన సముద్రం అవుతుండగా కాంగ్రెస్ సభలకు జనం లేక కుర్చీలకు ఉపన్యాసాలు ఇస్తున్నారని విమర్శించారు. సమైక్యవాదులను తరిమిన గడ్డ అని, మానుకోట యువత తమ పవర్‌ను మరొకసారి చూపాలని కోరారు. గులాబీ జెండా రాకుంటే మానుకోట జిల్లా అయ్యేదా..? ఇంజనీరింగ్ మెడికల్ హార్టికల్చర్ కళాశాలలో వచ్చేవా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ చెప్పే ఆరు గ్యారెంటీలు నమ్మి మోసపోరాదని కర్ణాటకలో ఐదు గ్యారంటీలు ఫెయిల్ అయ్యాయని, కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కరెంటు పోయిందని స్కాలర్‌షిప్‌లు, రైతుబంధు రావడంలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డికి భవిష్యత్తు తెలియదని విమర్శించారు. కారు గుర్తుకు ఓటు వేసి శంకర్ నాయక్‌ను గెలిపించాలని కోరారు. ఈ రోడ్డు షోలో ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్ నాయక్‌తో పాటు మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎంపీ సీతారామ్‌నాయక్, నూకల నరేష్ రెడ్డి, మారినేని వెంకన్న, యాళ్ల మురళీధర్ రెడ్డి, బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో మంత్రి హరీష్ రావు హెలికాప్టర్ ల్యాండింగ్

నవతెలంగాణ-గూడూరు



మండల కేంద్రంలో మంత్రి హరీష్ రావు హెలికాప్టర్ శనివారం ల్యాండింగ్ అయింది. మహబూబాబాద్, గూడూరు లో రోడ్ షో ఉండడంతో అనివార్య కారణాలతో గూడూరు రద్దైన సమాచారం మంత్రికి తెలియకపోవడంతో మహబూబాబాద్‌కు వెళ్లవలసిన హెలికాప్టర్ గూడూరులో ల్యాండైంది. పోలీస్ అధికారులు లేకపోవడం గమనార్హం. కొద్దిసేపటి వరకు మంత్రి హరీష్ రావు హెలికాప్టర్‌లోనే కూర్చున్నారు. మంత్రి పిఏ పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. వెంటనే మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కుమారుడు సూర్యచంద్ర వాహనంలో ఏలాంటి సెక్యూరిటీ లేకుండా రోడ్డు మార్గాన గూడూరు నుండి మహబూబాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. తదుపరి హెలిక్యాప్టర్ సిగ్నల్ అనుమతులు తీసుకొని మహబూబాబాద్‌కు వెళ్ళింది. రద్దయిన రోడ్‌షో సమాచారం ఇవ్వకపోవడంతో హెలిక్యాప్టర్ హైదరాబాద్ నుండి నేరుగా గూడూరులో ల్యాండ్ కావడంపై మండలంలో సుదీర్ఘ చర్చ జరిగింది.

ఈ నెల 28న నగరానికి కేసీఆర్

నవతెలంగాణ-హన్మకొండ

ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల 28న వరంగల్ నగరానికి వస్తున్నారని వరంగల్ పశ్చిమ బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ తెలిపారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసన విలేకరుల సమావేశంలో వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ ఈనెల 28న సీఎం కేసీఆర్ నగరానికి రాబోతున్నారన్నారు. వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం రెండు నియోజకవర్గాలు కలిపి భారీ బహిరంగ సభలో పాల్గొననున్నరని అన్నారు. ప్రతి ఇంట్లో ప్రతి సంక్షేమ పథకం అందుతుందని, సబ్బండ వర్గాల సంక్షేమ కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్ర ముందుకు పోతుందన్నారు. సీఎం కేసీఆర్ భరోసా ద్వారా అనేక సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయన్నారు. మూడోసారి సీఎం కేసీఆర్ అని, 50 వేల భారీ మెజారిటీతో గెలుస్తానసే ధీమాను వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఉద్యమకారుడికి, ఉద్యమ ద్రోహికి మధ్య జరుగుతున్న ఎన్నికలని, ఉద్యమ సమయంలో ఉద్యమాన్ని అణిచి వేయడానికి ప్రతిపక్షాలు ఎన్నో కుట్రలు చేశాయన్నారు. రాష్ట్రం కోసంరాజీనామా చేయమంటే చేయని వారు కూడా ఇప్పుడు విమర్శిస్తున్నారన్నారు. మాజీ బిఆర్ఎస్ నాయకుడు ప్రస్తుత బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోర బోయిన సాంబయ్య తిరిగి బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. సాంబయ్యకు దాస్యం స్వయం గా కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దాస్యం మాట్లాడుతూ సాంబయ్య తిరిగి గులాబీ కుటుంబానికి రావడం సంతోషకరమన్నారు. అతనితోపాటు రంజిత్, రవీందర్, రజిని, శశి తో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఖాదీ బోర్డు చైర్మన్ మహమ్మద్ యూసుఫ్ జాహీద్, మర్రి యాదవ రెడ్డి, జనార్దన్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ సిరాజుద్దీన్, నార్లగిరి రమేష్, మర్రి జనార్దన్ పటేల్, శ్రీధర్ పాల్గొన్నారు.

బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

స్వీప్ నోడల్ ఆఫీసర్ వి. వినోద్ కుమార్

నవతెలంగాణ-జనగామ

ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి అని స్వీప్ నోడల్ ఆఫీసర్ వి. వినోద్ కుమార్ అన్నారు. శనివారం జనగామ జిల్లా యశ్వంతపూర్‌లోని జనగామ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్స్ (జిఫ్)లో కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటు హక్కు వినియోగంపై చైతన్య కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ ఆఫీసర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఏడాదిలో నాలుగు సార్లు ఓటు హక్కు నమోదుకు అవకాశం ఉంటుందన్నారు.ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు హక్కు అని తెలిపారు.యువత ఓటు హక్కు పై అవగాహన కలిగి ఉండి ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు.ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొనే విధంగా తమ తోటి వారిని సైతం చైతన్యపరచాలని సూచించారు. డిపిఆర్ఓ పి.రాజేంద్రప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.విజయ్ కుమార్ రెడ్డి, విద్యార్థులను ఉద్దేశించి ఓటు వినియోగం ప్రాముఖ్యతపై ప్రసంగించారు. అనంతరం ఓటు హక్కు వినియోగం సమాజంలో యువత పాత్ర అనే అంశంపై ఫార్మసీ విద్యార్థి, విద్యార్థిని లకు ఉపన్యాస పోటీలు నిర్వహించి, ఉత్తమ ప్రసంగాలకు బహుమతులు ప్రధానం చేశారు. అంతకుముందు ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఓటు ప్రాధాన్యతపై కార్యక్రమాలు నిర్వహించి, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఏ.రాము, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM

DISPUTE NO. 384 OF 2021

M/s.Kapil Chits (Telangana) Private Limited, H.No. 4-1-14, 1st Floor, Main Road Yellandu, Town, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman,

.........DISPUTANT

VERSUS

Mr. Madakam Ramesh, & 4 Others

To

Opponent No.3. Seelam SubbaRao S/o. Laxmaiah. Occ:Police Constable-1066, T.G.H.Hyderabad, R/O.H.No.5-62,496/1, Nallakunta, Kukunoor, East Godvari District.

Opponent No.5. Vankudothu Suresh S/o.Eerya. Occ: Police Constable-244, T.G.H.Hyderabad, R/O.H.No.2-1-22, Somla Thanda, Dornakal, Mahaboobabad District.

......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 1,94,540=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted to **19.12.2023** for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/ Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM

DISPUTE NO. 266 OF 2021

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 2-1-101, 1st Floor, Masjid Center, Ashok Nagar, Main Road, Manuguru, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman,

.........DISPUTANT

VERSUS

Mr. Bandam Bapi Raju, & 4 Others

To

Opponent No.1. Mr. Bandam Bapi Raju, S/o. Suranna Dora, Age: 33 years, Occ: 15th Batalian Police Constable, Manguru, R/o.H.No.3-6, Jagaramoalli Rampachodavaram, Jagarampalle, Seethampalle Mandal, East Godavari District.533288

Opponent No.2. Madivi Veera Venkata Posi Babu, S/o. Ganga Raju, Age: 32 years, Occ: 15th Batalian Head Constable, Manuguru, R/o.H.No.3-3, Mattemgudem, Mattagudem Town & Mandal, Weast Godavari District.534448

Opponent No.3. Erpa Sambaiah, S/o. Narsaiah, Age: 32 years, Occ: 15th Batalian Police Constable, Manguru, R/o.Bathulapalle Village & Post, Warangal District.506135

Opponent No.5. Chedala Ganapathi Reddy, S/o. Chinna Rami Reddy, Age: 32 years, Occ: 15th Batalian Police Constable, Manugur, R/o.H.No.6-60, Nelakanta Purushotham, East Godavari District.533288

......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 35,656=00 against you and others and where as the above Arbitration/Dispute is posted to **19.12.2023** for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/ Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM

DISPUTE NO. 352 OF 2021

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 2-1-101, 1st Floor, Masjid Center, Ashok Nagar, Main Road, Manuguru, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman,

.........DISPUTANT

VERSUS

Mr. SK. Sarwar Pasha, & 6 Others.

To

Opponent No.2. Shaik Jhoni Pasha S/o. Latheff, Age: 34 years, Occ: Mechanical, S.C.R Mnuguru, R/o.H.No. 5-1-106/2, Muthyalamma Nagar, Manugur Town & Mandal, Bhadradri Kothagudem District.507117.

Opponent No.4. Kommu Prabhakar , S/o Poshaiah, Age: 33 years, Occ: Mechanical, S.C.R, Manguru, R/o.Q.No.22/1, Railway Colony, Nekkonda Town & Mandal, Warangal District.506122

Opponent No.5. Sunkari Rajendhar, S/o Sammaiah ,Age: 34 years, Occ: Operating S.C.R Manguru, R/o.Q.No.10-2, Railway Colony, Manuguru Town & Mandal, Bhadradri Kothagudem District.507117

Opponent No.6. Mohammad Khalil S/o Ismail, Age: 59 years, Occ: Operating & Maintaince ECHS Aerial Rope Way, Manguru, R/o.Q.No.10-2, Railway Colony, Manuguru Town & Mandal, Bhadradri Kothagudem District.507117

......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 28,482=00 against you and others and where as the above Arbitration/Dispute is posted to **19.12.2023** for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/ Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
హనుమకొండ
ఆదివారం | నవంబర్ 26, 2023 | www.navatelangana.com

చేసిన అభివృద్ధే ధర్మారెడ్డిని మళ్లీ గెలిపిస్తుంది



నవతెలంగాణ-పరకాల

పదేళ్ల నుండి పరకాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో, అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందిస్తున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలుస్తారని నాయకురాలు చల్లా జ్యోతి అన్నారు. శనివారం పట్టణంలోని 9, 21 వార్డుల్లో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించడంతో స్థానిక ప్రజలు బ్రమతం పడుతూ బొట్టు, కుంకుమలతో హారతి పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ, వార్డు కౌన్సిలర్లు సుజాత సాయి తిరుపతి రెడ్డి, శనగరపు రజిని నవీన్, మార్గ ఉమాదేవి రఘుపతి, బండి రమా సదానందం, నాయకులు ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, కార్యకర్తలు, భారీ మొత్తంలో పాల్గొని ఇంటింట ప్రచార నిర్వహించారు.

మైనార్టీల సంక్షేమానికి కేసీఆర్ పెద్దపీట

- ఆత్మీయ సమ్మేళనంలో చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-హన్మకొండ

రాష్ట్రంలో మైనారిటీలకు బీఆర్ఎస్ పార్టీ, ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా ఉన్నారని ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని వరంగల్ పశ్చిమ బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మైనారిటీల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యకు ప్రాధాన్యతనిస్తూ అప్పుడు 200 గురుకులాలు ఉంటే ఇప్పుడు 1000కి పైచిలుకు గురుకులాలు పెంచిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదన్నారు. ఒక్కో విద్యార్థి మీద రూ.1,20,000 పెట్టి రెసిడెన్షియల్‌లో నాణ్యమైన విద్య, భోజనాన్ని వసతులను అందిస్తుందన్నారు. ఏ కష్టంలో నైనా ప్రజలతో ఉన్నానని, ఓటువేసి గెలిపిస్తే మీకు ఐదేళ్ల సేవకుడిగా పని చేస్తానని, మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానన్నారు. ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం మైనారిటీ బంధును ప్రవేశపెట్టారని, అదేవిధంగా కుట్టుమిషన్లను కూడా మైనారిటీ మహిళలకు ఇచ్చామన్నారు. ఇమామ్ లకు వేతనాలు ఇస్తూ, మైనారిటీ స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఎంతోమంది యువతకు ఉద్యోగ, ఉపాధిఅవకాశాలు కల్పిస్తున్నామన్నారు. అనేకమంది ఉద్యమకారులను కంటికి రెప్పలా కాపాడుకొని వారికి ఆర్థిక సహాయం చేశానని ఈ సందర్భంగా తెలిపారు. కరోనా కష్టకాలంలోనూ, వరదల సమయంలోనూ మీకు అండగా ఉండి, మీకు సహాయ సహకారాలు అందించానని అన్నారు. ఇప్పుడు మీరు నాకోసం పనిచేసే సమయం ఆసన్నమైందని, ఈ నాలుగు రోజులు కష్టించి పనిచేసి, ఓట్లు వేయించి భారీ మెజారిటీని తీసుకురావడానికి ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి మహమ్మద్ ఖుద్దుస్ సభాధ్యక్షత వహించగా తెలంగాణ రాష్ట్ర ఖాదీ బోర్డు చైర్మన్ మౌలానా యూసుఫ్ జాహిద్,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జ్ మర్రి యాదవ రెడ్డి, మైనారిటీ రాష్ట్ర నాయకులు ఇబ్రహీం, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్,కల్పలత సూపర్ మార్కెట్ వైస్ చైర్మన్ షఫీ,మాజీ డిప్యూటీ మేయర్ సిరాజుద్దీన్,మత పెద్దలు అబ్దుల్ మజీద్, మౌలానా ఆయూబ్ కాశ్మీ,ఉమ్మడి జిల్లా మైనారిటీ అధ్యక్షులు నయీముద్దీన్, మాజీ కార్పొరేటర్ మర్రి జనార్దన్ పటేల్, నాయకులు కోరబోయిన సాంబయ్య, కవి, రచయిత సిరాజుద్దీన్, నాయకులు ఖలీల్,సోనీ, జుబేర్, ఇస్మాయిల్, జమీలుద్దీన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

గణిత ఉపాధ్యాయులు సెమినార్‌లో పాల్గొనాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎండి.అబ్దుల్‌హై

నవతెలంగాణ-హన్మకొండ

రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి ద్వారా నిర్వహిస్తున్న ఒకరోజు గణిత ఉపాధ్యాయుల సెమినార్ లో హనుమకొండ జిల్లా నుండి ఎక్కువమంది గణిత ఉపాధ్యాయులు పాల్గొనాలని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ మహమ్మద్ అబ్దుల్ హై కోరారు. గణిత ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలను పెంపొందించడం, మారుతున్న కాలాలతోపాటు ఉపాధ్యాయులను గణితశాస్త్రంలో బలోపేతం చేయడం, అభివృద్ధి చెందుతున్న భారతదేశ ఆకాంక్షలను, సవాళ్లను ఎదుర్కొనే గణిత శాస్త్ర వినూత్న ఉపాయాల కోసం ఉపాధ్యాయులను ప్రోత్సహించడం లక్ష్యాలుగా సమకాలీన ప్రపంచ నిర్మాణానికి బాలలకు దోహదం చేయుటలో గణిత శాస్త్రం పాత్ర అనే ప్రధాన అంశంలో వివిధ క్షేత్రాలలో బాధ్యతాయుతమైన సుస్థిరమైన ఆచరణ వ్యాప్తిలో గణితశాస్త్రం పాత్ర, 21వ శతాబ్ద నైపుణ్యాల కోసం గణిత విద్య, సమానత్వం, అంతర్భాగం కోసం గణిత శాస్త్రం, ఉద్భవిస్తున్న క్షేత్రాలలో ప్రగతి కోసం గణిత శాస్త్రం ద్వారా విద్యార్థులను సిద్ధం చేయుట అనే నాలుగు ఉప అంశాలలో ఏదేని అంశంపై సెమినార్ ను రూపొందించి అట్టి పత్రాలను డిసెంబర్ 10వ తేదీ లోగా ఎస్సీఈఆర్టీ కి పంపించవలసిందిగా సూచించారు. ఉపాధ్యాయులు పంపే ఈ సెమినార్ పత్రాలను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో దేనిసైనా ఉపయోగించవచ్చని తెలిపారు. ఈ సమాచారాన్ని ఉపాధ్యాయులలో పంచుకొని జిల్లా నుండి నాణ్యమైన సెమినార్ పత్రాలను రూపొందించాలని జిల్లాగణితశాస్త్ర ఉపాధ్యాయ ఫోరం ప్రతినిధులను ఆయన కోరారు. మరిన్ని వివరాల కోసం జిల్లా సైన్స్ అధికారి ఎస్.శ్రీనివాస స్వామిని సెల్ నెంబర్‌లో 9490112848 సంప్రదించాలని తెలిపారు.

ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

డిసెంబర్ 3న జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయ్యే వరకు కౌంటింగ్ అధికారులు అప్రమత్తంగా, పూర్తి పారదర్శకంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో హనుమకొండ జిల్లా పరిధిలోని వరంగల్ పశ్చిమ, పరకాల నియోజక వర్గాలకు సంబంధించి కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్, కౌంటింగ్ మైక్రో అబ్జర్వర్లకు ఓట్ల లెక్కింపు రోజున నిర్వర్తించాల్సిన బాధ్యతలపై శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏనుమాముల వ్యవసాయమార్కెట్ యార్డులో ఓట్లలెక్కింపు ఉంటుందన్నారు. కౌంటింగ్‌కు సంబంధించిన విధివిధానాలను కౌంటింగ్ అధికారులు క్షుణ్ణంగా తెలుసుకొని ఉండాలని, లెక్కింపునకు సంబంధించిన అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో కౌంటింగ్ అధికారులు జాగ్రత్తగా ఉండాలన్నారు. లెక్కింపు కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఉంటుందని, సీసీ కెమెరాలు నిఘాలో కౌంటింగ్ ప్రక్రియ సాగుతుందన్నారు. డిసెంబర్ మూడో తేదీన జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ఓట్ల లెక్కింపు క్రమపద్ధతి లో జాగ్రత్తగా జరగాలన్నారు. రౌండ్ల వారిగా ఓట్ల లెక్కింపు జాగ్రత్తగా చేయాలన్నారు. ఫారం-18 గురించి అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారులు తెలియజేయాలని, ఓట్ల లెక్కింపు రోజున ఫోటో ఐడికార్డుల గురించిన సమాచారం వారికి ఇవ్వాలన్నారు. కాగా ఓట్ల లెక్కింపు గురించిన రెండో దఫా శిక్షణ డిసెంబర్ రెండవ తేదీన ఏనుమాముల మార్కెట్ యార్డువద్ద గేట్ 1 సమీపంలోని కేంద్రం వద్ద ఉంటుందన్నారు. ఈ సందర్భంగా శిక్షణ హాజరైన కౌంటింగ్ అధికారులకు మోడల్ ఈవీఎం ద్వారా ఓట్ల లెక్కింపు సంబంధించిన అంశాలను అదనపు కలెక్టర్ మహేందర్‌జీ వివరించారు.

ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, పరకాల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అబ్దుల్‌హై తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపిస్తే కర్ణాటక తరహా కరెంటు కష్టాలు

- నిబద్ధతతో పనిచేసే వారికి ఎమ్మెల్యేగా పట్టంకట్టాలి
- భూపాలపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-శాయంపేట

నవంబర్ 30న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీని గెలిపిస్తే కర్ణాటక తరహాలో తెలంగాణలో రైతాంగానికి కరెంటు కష్టాలు వస్తాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిఅన్నారు. మండలంలోని కొప్పుల,వసంతాపూర్,గంగిరేణిగూడెం, సూర్యనాయక్‌తండా, కాట్రపల్లి, ప్రగతిసింగారం, పత్తిపాక, జోగంపల్లి, పెద్దకోడపాక గ్రామాల్లో ఎమ్మెల్యే గండ్ర గెలుపు కోరుతూ శనివారం గండ్ర రమణన్న ప్రజా ఆశీర్వాద యాత్ర వరంగల్ జిల్లా జెడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతితో కలిసి ఎమ్మెల్యే చేపట్టారు. మహిళలు కోలాటాలతో మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కర్ణాటక తరహాలో తెలంగాణ అభివృద్ధి చేస్తామని చెప్పున్నారని, కర్ణాటకలోనే 12 గంటల కరెంటును ఐదు గంటలకు కుదింపు చేయడంతో అక్కడి రైతులు రోడ్డుఎక్కి ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. అక్కడి రైతుల ఆవేదన వీడియో సోషల్ మీడియా ప్రచరితం కాక మైకులో ప్రజలకు వినిపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలు విశ్వసించే పరిస్థితిలో లేరన్నారు. కొప్పుల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తానని, పంచరాయి భూమిసాగు చేసుకుంటున్నా రైతులకు అతిత్వరలో పట్టాలు ఇప్పిస్తానని భరోసా ఇచ్చారు. ప్రజలను, కార్యకర్తలకు కంటికి రెప్పలా కాపాడుకుంటూ నిబద్ధతతో పనిచేస్తున్నామని, సార్వత్రిక ఎన్నికల్లో తమను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామిశెట్టి లతాలక్ష్మారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, సర్పంచులు గోలి మాధురి మహేందర్ రెడ్డి, ముక్కెర అనుష ప్రేమ్సాగర్, శానం మంజుల పరమేష్, భూక్య రమేష్, ఒంటేరు వనమ్మ వీరస్వామి, పోతు సుమలత రమణారెడ్డి, ఏదుల రమేష్, ఎంపిటిసిలు మేకల శ్రీనివాస్, వావిలాల వేణుగోపాల ప్రసాద్, లావుడియా రవీందర్, ఉపాధ్యక్షుడు భాస్కర్, మాలోతు భాస్కర్, లింగు నాయక్, యూత్ అధ్యక్షులు రవీందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం : సింగపురం ఇందిర

- అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలతో సంక్షేమ పథకాలు అందిస్తాం



నవతెలంగాణ-వేలేరు

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. మండలంలోని పీచర, వేలేరు గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం రోడ్‌షోతో ప్రచారం నిర్వహించి చేయి గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియా ఆధ్వర్యంలోని కాంగ్రెస్సేనని తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు పని చేసేది కాంగ్రెస్‌అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని మహిళలకు మహాలక్ష్మి, రైతులకు రైతుభరోసా, గృహిణులకు గృహజ్యోతి, ఇండ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు, యువతకు యువ వికాసం, వృద్ధులకు చేయూత పథకాలు అమలు చేయడమే కాకుండా తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగాలు లేక యువతులు, యువ జనులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న దుస్థితి ఈరాష్ట్రంలో కొనసాగుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించితే తప్ప తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరవని తెలుపుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నవంబర్ 30వ తేదీన జరిగే ఓటింగ్లో చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలనుకోరారు. తనను గెలిపిస్తే స్టేషన్‌ఘన్‌పూర్ అందరికి అందుబాటులో లో ఉండి నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ కూరపాటి రమేష్, పిన్నింటి తిరుపతిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు వేలేరు ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
ఆదివారం | నవంబర్ 26, 2023 | www.navatelangana.com

ఆరూరితోనే విలీన గ్రామాల అభివృద్ధి



నవతెలంగాణ-కాశిబుగ్గ

వర్ధన్నపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ వల్లనే విలీన గ్రామాలలో అభివృద్ధి జరిగిందని రైతుబంధు సమితి వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎల్లావుల లలిత యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం 14వ డివిజన్ ఏనుమాముల లో లలిత యాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అభివద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు అదేవిధంగా కొత్త ఓటర్లు ఎలా ఓటు వేయాలో వివరించారు. కార్యక్రమంలో 14వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు నాగన బోయిన మాధవి, శాఖ అధ్యక్షుడు సౌరం కళ్యాణ్ నాయకులు మోత్కూరి రాజమౌళి, బొమ్మ గాని సుధాకర్, పెనుకుల సాంబయ్య, దామెర ఏలియా, నిగ్గుల ఐలయ్య, పెనుకుల కుమారస్వామి, రాంచందర్, రాజు, అశోక్, విజయ, రాధ పాల్గొన్నారు.

కాంగ్రెస్ కుటిల రాజకీయం పటాపంచలు

- రైతుబంధుకు లైన్ క్లియర్... ఫలించిన ప్రభుత్వం కృషి
- బీఆర్ఎస్ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-సంగెం

రైతులకు మేలు చేయాలన్న బీఆర్ఎస్ కృషి ఫలించిందని, రైతులకు కీడు చేయాలనుకున్న కాంగ్రెస్ కుట్రలు పటాపంచలయ్యాయని, యాసంగి సీజన్ కు సంబంధించిన రైతుబంధు పంపిణీకి లైన్‌క్లియర్ అయిందని,రైతుబంధు పంపిణీకి కేంద్రఎన్నికల సంఘం అనుమతి ఇస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేసిందని పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లాధర్మారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గుంటూరుపల్లి,కాపులకనపర్తి, ఆశాలపల్లి రామ చంద్రాపురం గ్రామలలో అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుబంధు పంపిణీని అడ్డుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్రలుచేసిన ఈసి నిర్ణయం చెంప పెట్టులాంటిదన్నారు. 60ఏళ్లపాలనలో కూడా ప్రజల కష్టాలను, రైతులను కాంగ్రెస్‌పార్టీ ఏనాడూ పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. మంగళవారం నుంచి రైతుబంధు డబ్బులు రైతులకు అందుతాయని తెలిపారు. అందుకే కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని మద్దతు తెలిపి మూడోసారి కేసీఆర్‌ని సీఎంగా చేసుకుంటేనే తెలంగాణ సుభిక్షంగా ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, ఎంపీపీ కందగట్ల కళావతినరహరి, జెడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, సర్పంచులు మోతె శ్రీనురాజేశ్వరి, బొల్లబోయిన కిషోర్ యాదవ్, బొంపెల్లి జయశ్రీ దిలీప్ రావు, ఎంపీటీసీ సుతారి బాలకృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు ...

మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీకి చెందిన వారు మత్స్యశాఖ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఉడుతబోయిన రామస్వామి ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారు ఉడుతబోయిన రామస్వామి, సంగరబోయిన రమేష్, అంబటి శ్రీకాంత్, అఖిల్, ప్రశాంత్ ,స్వామి, శ్రీకాంత్ , అజయ్, నాగార్జున్, దేవేందర్, భరత్, నాగరాజు, హరీష్, సిద్ధు, క్రిష్ణ ప్రసాద్, నితిన్, అఖిల్, రాజు, యువరాజు తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ,నాయకులు ,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

26వ డివిజన్‌లో కాంగ్రెస్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-మట్టెవాడ

తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి కొండా సురేఖ గెలుపు కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా 26వ డివిజన్లో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపల్లి కృష్ణతో కలసి ఓరుగంటి మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకు వెళుతూ ప్రతి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రచార కరపత్రాలను పంచుతూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తూర్పు నియోజక వర్గంలో కాంగ్రెస్ విజయం ఖాయమైందని ప్రచారంలో ప్రజలు చేతి గు ర్తుకు ఓటు వేస్తామని చెప్పుతున్నారని అన్నారు. ఆరు గ్యారెంటీ పథకాల పట్ల ప్రజలు ఆకర్శితులు అవుతున్నారని కొండ సురేఖ భారీ మెజారిటీతో గెలుస్తుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో తత్తరి లక్ష్మణ్, కర్రే రమాదేవి, ఎండి నవాజ్, బుర్ర లల్లి, రవీందర్, గుండేటి సతీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



కౌంటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

డిసెంబర్ 3న జరిగే ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల కమిషన్ నిబం ధనలు పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్, ఆర్ఓలు షేక్ రిజ్వాన్‌బాషా, అశ్విని తానాజీ వాఖడే, కృష్ణ వేణిలతో కలసి ఎన్నికల అధికారులతో కౌంటింగ్ ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలట్, తదితర ఎన్నికల అంశాలపై సమీక్షించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట, వరంగల్ తూర్పు అసంబ్లీ నియోజక వర్గాల ఓట్ల లెక్కింపు ఏనుమాముల మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న దృష్ట్యా కౌంటింగ్‌నకు సంబంధించి అన్ని విషయాలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు.

కౌంటింగ్ కేంద్రంలో లేఅవుట్ ప్రకారం ఏర్పాట్లు, కమ్యూనికేషన్ ప్లాన్ ఉండాలన్నారు. స్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఓట్ల లెక్కింపు విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపుకార్డులు ఇవ్వాలన్నారు. కౌంటింగ్ రూమ్, స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద సీసీ కె మెరాల ఏర్పాటు, వీడియోగ్రఫీ, పటిష్ఠ భద్రత చర్యలు, తదితర అంశాలపై అధికారులకు సూచనలుచేశారు. కౌంటింగ్ హాల్‌కు ఎన్నికల ఓట్ల లెక్కింపులో పాల్గొ నే ఉద్యోగులకు, ఎలెక్షన్ ఏజెంట్లకు వేర్వేరు ఎంట్రీ, ఎగ్జిట్ ఉండాలన్నారు. రెండు వైపులా గార్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఆయా నియోజకవర్గాలకు సంబంధించి వాహన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మీడియా కవరేజీ చేయాల్సిన విధానం, మీడియా సెంటర్‌లో చేయాల్సిన ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. కౌంటింగ్ కేంద్రం ఎన్నికల నిబంధన మేరకు కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ఠ భద్రత చర్యలు ఉండాలన్నారు.

ఈ సమావేశంలో ఆర్డీఓ వాసుచంద్ర, అడిషనల్ ఆర్ఓ అనిస్ ఉర్‌రషీద్, తదితరులు పాల్గొన్నారు.

అన్ని హంగులతో అభివృద్ధి చేశా ఆశీర్వదించండి

- మున్సిపాలిటీ ఏర్పాటుతో మారిన వర్ధన్నపేట రూపురేఖలు
- కాంగ్రెస్, బీజేపీ నాయకుల కుటిల రాజకీయాలు ప్రజలకు తెలుసు
- ప్రజల మద్దతుతో మరింత అభివృద్ధి చేసుకుందాం
- వర్ధన్నపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్







నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట నియోజకవర్గం అన్ని హంగులతో అభివృద్ధి చేశాను ఆశీర్వదించి ఓటువేస్తే మరింత అభివృద్ధి చేస్తా వర్ధన్నపేట బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని నిలగిరి స్వామితండా, డీసితండా, గుబ్బెటితండా, కోనాపురం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరిరమేష్ పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల ప్రచారానికి మున్సిపాలిటీ పరిధిలోని వార్డులకు ఎమ్మెల్యే అరూరిరమేష్ వస్తుండడంతో మహిళలు పెద్దఎత్తున కోలాటాలు, బోనాలు, బతుకమ్మలతో ఎదురేగి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్‌లు అసత్యప్ర చారాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసిన బీఆర్ఎస్ అధికారంలోకి రావడాన్ని అడ్డుకోలేరని వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు ఏ ర్పాటు చేయాలనే సంకల్పంతో గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల ఆశీస్సులతో వర్ధన్నపేట మున్సిపాలిటీని రూ.239 కోట్ల 81లక్షల 79వేల ప్రత్యేకనిధులు తీసుకువచ్చి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.

నూతన మున్సిపాలిటీతో వర్ధన్నపేట రూపురేఖలు మారాయన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలపడమే కాకుండా ప్రతీగడపకు సంక్షేమ ఫలాలు ఆందించేందుకు కృషి చేస్తున్నానన్నారు. ప్రజల మద్దతుతో మరింత అభివృద్ధి చేసుకుందామన్నా రు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల కుటిలరాజకీయాలు ప్రజలకు తెలుసని చుట్టపుచూపుగా వచ్చిపోయే ఇతర పార్టీల నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని ఆరూరి కోరారు.

ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు, జిల్లా రైతుబంధు కో-ఆర్డినేటర్ లలితా యాదవ్, రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ భాస్కర్, వైస్ చైర్మన్ ఎలంధర్ రెడ్డి , కౌన్సిలర్లు తోటకూరి రాజమణి, తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ, పాలకుర్తి సుజాత, పూజారి సుజాత రఘు, కోదాటి పద్మాదేవేందర్‌రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొండేటి శ్రీనివాస్, డివిజన్ల అధ్యక్షులు, కార్య కర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్లవాడ ఆర్డీఎఫ్‌లో మాక్ పోలింగ్

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని రెడ్లవాడ ఆర్డీఎఫ్ పాఠశాలలో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించేలా పాఠశాల ఉపాధ్యాయులు మాక్ పోలింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సీహెచ్ చేరాలు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ఎన్నికలసంఘం నిర్వర్తించే విధులు, బాధ్యతలను విద్యార్థులకు అవగాహన కల్పించేందు కు ఆర్డీఎఫ్ పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ ఆర్.బాబురావు, ఇన్‌చార్జి నాగేష్, విజేందర్,పీఈటీ జాటోత్ నాగేశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కేసీఆర్ పాలనకు చమర గీతం పాడాలి

- జనగామ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-తరిగొప్పుల

కేసీఆర్ నియంత పాలనకు చమర గీతం పాడాలని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండల కేంద్రంలో కొమ్మూరి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ గడిచినపదేళ్లలో నియోజకవర్గానికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యం అని, గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి తప్ప వేరే అభివృద్ధి ఏం కనబడడం లేదు, గ్రామ గ్రామాన ఎటు చూసినా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు కనిపిస్తున్నాయి తప్ప ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఒక్కటి కూడా కంటికి కనిపించడం లేదన్నారు. తిరిగి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను మొదటి మూడు నెలల్లోనే నియోజకవర్గ ప్రజలందరికీ అందేల కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు చిలువేరు సంపత్, గంగం నర్సిరెడ్డి, వగలబోయిన యాదగిరి, సానది పోచయ్య, దామెర లుక, సజన కుమార్, గోరంతల వీరన్న, గాలి ఐలయ్య పాల్గొన్నారు.



అభివృద్ధికి పట్టం కట్టండి : మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-దేవరుప్పుల



నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా గ్రామ గ్రామాన కోట్ల రూపాయలతో రోడ్లు, మంచినీరు, గ్రామపంచాయతీ, కమ్యూనిటీ, పాఠశాల భవనాలు, డబుల్ బెడ్ రూంలు, చెక్ డ్యాంలు,చెరువుల మరమ్మతులుఇలా ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేసి మీ మన్ననలు పొందిన,అందుకే పాలకుర్తి నియోజకవర్గంపై గులాబి జెండా ఎగురవేయాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని కడవెండి, ధర్మపురం గ్రామంలో ఆ గ్రామల పార్టీ అధ్యక్షుడు తాటిపెల్లి మహేష్,దేవరాజు అధ్వర్యంలో అశేష ప్రజానీకం మధ్య అంగరంగ వైభవంగా కొనసాగింది. ప్రజలతో మమేకమై, డప్పు వాయిద్యాలు, మహిళల కోలాటాలు, బ్రతుకమ్మలతో ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు వాడ వాడలా తిరుగుతూ కనిపించిన వృద్ధులను, పిల్లలను, మహిళలను పలకరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.గ్రామంలో ఉన్న దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆరుసార్లు ఏ అవినీతి మచ్చ లేకుండా గెలిచిన నాయకుడినని,అలాంటిది మళ్లీ నన్ను గెలిపించి భారీ మెజారిటీ ఇవ్వాలని, 60 ఏళ్ళు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎన్నారై నాయకుడు ఎర్రంరెడ్డి తిరుపతి రెడ్డి,ఎంపిపి బస్వ సావిత్రి మల్లేశం, జెడ్పిటిసి పల్లా భార్గవి సుందర్ రాంరెడ్డి, మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, సర్పంచులు బెల్లీనా రెడ్డి, బజ్జూరి అశోక్, పిఎసిఎస్ డైరెక్టర్ ఇరుకుల సతీష్ గుప్తా, ఎంపిటిసి దుబ్బాక కవిత రత్నాకర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ చేసే తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు

- బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి

నవతెలంగాణ-జఫర్‌గడ్

కాంగ్రెస్ చేసే తప్పుడు ప్రచారం నమ్మి మోసపోవద్దని, కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి కడియం శ్రీహరి పేర్కొన్నారు. మండలంలోని ఉప్పుగల్లు, కూనూర్, జఫర్గడ్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించి. ఐదు సంవత్సరాలు గ్రామాలలో సమస్యలు వచ్చినప్పుడు కానీ ఇందిరా, ఓట్ల కోసం అడుగుతుంది, ప్రజా సమస్యలు పట్టించుకోని కాంగ్రెస్‌కి ఓటేస్తే ఆగమైతామన్నారు. మాట్లాడుతూ మీరు నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే అర్హులైన అందరికీ గృహలక్ష్మి కింద ఇళ్లు మంజూరు చేస్తానన్నారు. బీఅర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే గిరిజనుల జీవితంలో వెలుగులు వచ్చాయన్నారు. కాంగ్రెస్ బీజేపీలను నమ్మవద్దని కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధిని కోరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ బేబీ శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, గుజ్జారి రాజు, సర్పంచ్ గారే పాక సువర్ణ అయోధ్య, రైతుబంధు మండల కోఆర్డినేటర్ కడారి శంకర్, మండలాధ్యక్షుడు జయపాల్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరా జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు సొంటి రెడ్డి సంపత్ రెడ్డి,మాజీ ఎంపీపీ గాదపాక అయోధ్య, నాయకులు గాదెపాక సుధాకర్ బాబు, మార్కెట్ డైరెక్టర్లు రాజ్ కుమార్, తాటికాయల వరుణ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ఉద్యోగులు జాగ్రత్తతో విధులు నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎన్నికల విధులను ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు అప్రమత్తత, జాగ్రత్తతో విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సిహెచ్ శివ లింగయ్య ఆదేశించారు. శనివారం ఆయన స్టేషన్ గన్పూర్, పాలకుర్తి, జనగామ నియోజకవర్గ ఈవీఎంల కమిషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాలు జనగామ, స్టేషన్‌గన్పూర్, పాలకుర్తి నియోజకవర్గాల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం కల్పించిన సదుపాయాల వేరకు దరఖాస్తు చేసుకున్న పోస్టల్ బ్యాలెట్లు, హెూం ఓటింగ్, పీడబ్ల్యూఓ, 80 సంవత్సరాల పైబడిన వృద్ధుల హోం ఓటింగ్ జరుగుతుందని చెప్పారు. స్టేషన్‌గన్పూర్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లను, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌కమిషన్ ప్రక్రియను, పంపిణీ కేంద్రాల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు. జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించినట్లు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంల కమిషన్ ప్రక్రియ, ఎన్నికల సామాగ్రిపంపిణీ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోని ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్‌ను అడిగి తెలుసుకున్నారు. తన వెంట పాలకుర్తి రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్, స్టేషన్‌ఘన్పూర్ రిటర్నింగ్ అధికారి రామ్మూర్తి, ఎన్నికల నోడల్ అధికారులు కొండల్ రెడ్డి, మొగులప్ప, సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ఓడించండి

- ప్రజా పక్షపాతి సీపీఎం అభ్యర్థులను గెలిపించండి
- జనగామ సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-తరిగొప్పుల/నర్మెట్ట



జనగామ నియోజకవర్గం సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం అక్కరాజుపల్లి, పోతారం, సోలిపురం, అంకుషాపురంలో, నర్మెట్ట మండలంలోని గండిరామరం, అగపేట, మచ్చుపహడ్, సూర్యబండతండ, మల్కపేట గ్రామాల్లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించి ప్రజల వద్దఓటును అభర్థించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలలో మండల పార్టీ ఇంఛార్జి భూక్యా చందు నాయక్ అధ్యక్షత వహించగా సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు బలవంతంగా రుద్దే ప్రయత్నం చేసిందని, కార్మిక చట్టాలు రద్దు చేసిందని, మోడీ ప్రభుత్వ విధానాల వల్ల ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మాట నిలబెట్టుకోకపోగా ఉన్న ఉద్యోగాలు ఊడగొట్టిందని,అదానీ,అంబానీలాంటి బడా పెట్టుబడిదారుల కోసం దేశప్రజల ప్రయోజనాలు ఫణంగా పెడుతుందనిమండిపడ్డారు. మతాన్ని రాజకీయ ప్రయోజనంకోసం వాడుకుంటున్నారన్నారు.తెలంగాణలో అధికారంలో ఉన్న బీఅర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర అభివద్ధి కోసం ఇసుమంత కూడా పని చేయకుండా సంక్షేమ పథకాలతో ప్రజలను మోసం చేస్తుందని, చదువుకున్న యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమైందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజల కోసం పని చేసే సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, ప్రజావ్యతిరేక బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఓడించాలని పిలుపు నిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు పుప్పాల శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి బొట్టు శివ, బాలు, ప్రజ్ఞపురం నర్సింహులు , సుంకు రాజు, పాండ్యాల రాజు, భిక్షపతి, గట్టయ్య, సూరి, పార్టీ శ్రేణులు మహిళలు, హమాలీ కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇంటింటా సీపీఎం శ్రేణుల ప్రచారం...

జనగామ : పోరాటాల ముద్దుబిడ్డ సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ శ్రేణులు ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం జనగామ పట్టణంలోని 1 వార్డు అంబేద్కర్ నగర్లో సీపీఎం నాయకులు శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు బాల్నే వెంకటమల్లయ్య మాట్లాడుతూ సీపీఎం అభ్యర్థి కనుకరెడ్డి వ్యవసాయ రంగంతో పాటు పారిశ్రామిక ఉపాధి రంగాలలో అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన వ్యక్తి అన్నారు. జనగామ ప్రాంతంలో ఇండ్లు లేని నిరుపేదలకు గుడిసె పోరాటాల నిర్వహించిన వ్యక్తి అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుండే కనుకారెడ్డిని గెలిపించాలని కోరారు.

మోకు కనకారెడ్డిని ఆశీర్వదించండి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు, ఓయూ రిసెర్చ్ స్కాలర్ ఆర్ఎల్ మూర్తి

నవతెలంగాణ-జనగామ

బీజేపీ, బీఅర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించి, సీపీఎం అభ్యర్థి మోకుకనకారెడ్డి ఓట్లు వేసి గెలిపించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు, ఓయూ రిసెర్చ్ స్కాలర్ ఆర్ఎల్ మూర్తి పిలుపు నిచ్చారు. స్థానిక ప్రజాసంఘాల ఏసి రెడ్డి ఆఫీస్‌లో జనగామ నియోజకవర్గం విద్యార్థి, నిరుద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా ఆర్ఎల్ మూర్తి హాజరై మాట్లాడారు. బీఅర్ఎస్ పదేళ్ల పాలనలోవిద్య,ఉపాధి రంగాలలో పూర్తిగా వైపల్యం చెందిందన్నారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజ్ వాయిదాలతో నిరుద్యోగుల జీవితాలు అగమైనాయన్నారు. నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్న ప్రభుత్వానికి చలనంలేదని, కేసీఅర్ రెస్ట్ తీసుకోనే సమయము ఆసన్నమైందన్నారు. తెలంగాణ పది సంవత్సర కాలంలో విశ్వ విద్యాలయాలు ధ్వంసం అయినయన్నారు. ప్రజాధనం లూటీ అయిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో ప్రభుత్వం దోచుకుందని ఆరోపించారు. బీజేపీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాల ఇస్తానని చెప్పి ఉన్న ఉద్యోగాలు ఊడగొట్టిందన్నారు. నూతన జాతీయ విద్య విధానంతో పేద విద్యార్థులకు విద్యను దూరం చేసిందన్నారు. కాంగ్రెస్ పాలనలో విద్యార్థులకు ఒరిగిందేమీలేదన్నారు. జనగామ నియోజకవర్గంలో ఇద్దరు కార్పొరేట్ విద్య సంస్థల యాజమాన్యాలు పోటీ పడుతున్నాయన్నారు. డబ్బులు పంచి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్ మార్చే ఎర్ర జెండా పార్టీకి మీ ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో విద్యార్థి నాయకులు యార ప్రశాంత్, విగ్నేష్, ఆజార్, విప్లవ్, విష్ణు, ప్రమోద్, వెంకటేష్, నాగరాజు, తిరుపతి పాల్గొన్నారు.



ఓటు హక్కు వినియోగించు కోవడం ప్రతీ ఒక్కరి నైతిక బాధ్యత : కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

ఓటు హక్కు వినియోగించుకోవడం సమాజంలో ప్రతి ఒక్కరి నైతిక బాధ్యతగా గుర్తుంచుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక్ అన్నారు. శనివారం పత్తిపాక రోడ్డులోని ఐఎంఏ హాల్లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం స్వీప్ ప్రచార కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన గొప్ప వరం అన్నారు. ఇప్పటికైనా అక్షరాస్యులు ఆలోచించాలన్నారు. అత్యధిక ఓటింగుకు ముందడుగు వేయాలని నేను ఓటు హక్కు వేశాను అని చాటి చెప్పాలని నా హక్కును నేను కాపాడుకున్న అన్న ఆనందాన్ని అనుభవించాలన్నారు. ఈనెల 30నఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఏదో ఒక సమయంలో పోల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అనంతరం కొవ్వొత్తులతో వైద్య సిబ్బంది ర్యాలీగా ప్రధాన రహదారికి చేరుకొని జంక్షన్లో ఓటు హక్కు నమోదుకు తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు రూపులాల్, జిల్లా వైద్యశాఖ అధికారి అంబరీశ, డిసిహెచ్ఎస్ వెంకటరమణ, డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కులాల మధ్య వైర్యం సృష్టిస్తున్న బీఆర్ఎస్

నవతెలంగాణ-బయ్యారం

మండలంలో లంబాడి, కొయ్యల మధ్య వైర్యం సృష్టించి లబ్ది పొందాలని బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు బానోతు రాము నాయక్, భూక్య ప్రవీణ్ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ గిరిజన లంబాడా నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇల్లందు నియోజక వర్గంలోని ఐదు మండలాలకు సంబంధం లేని వ్యక్తులు ఈ మధ్యకాలంలో వచ్చి రెండు తెగల మధ్య వైరం సృష్టించి మాయ మాటలు చెప్పి రేపు వెళ్ళిపోతారని అన్నారు. ఇల్లంద నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు బోడ రమేష్ నాయక్, గుగులోతు రాజు, భూక్య రవి, బానోతు సుధాకర్, మంగీలాల్, బాదావత్ నరేష్, తేజావత్ రవీందర్, నాగరాజు, అభిరామ్, భగ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-బయ్యారం

కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు గుగులోత్ రాంకోటి, మందనపు వెంకన్న, జగ్గుతండా పంచాయతీకి చెందిన అంగోత్ సక్రు కాంగ్రెస్‌కి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో మండలాధ్యక్షులు తాతా గణేష్ ఆధ్వర్యంలో చేరారు. పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25 సంవత్సరాలు కాంగ్రెస్ కోసం కష్టపడి పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలను పట్టించుకోకుండా నిన్నటి వరకు బీఆర్ఎస్‌లో ఉండి కొంత మంది నాయకులు వాళ్ల స్వార్థం కోసం కాంగ్రెస్‌లో చేరి నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలను పట్టించుకోకుండా కాంగ్రెస్ కార్యకర్తలను పక్కన పెట్టారని, ఈ కారణం వలన కాంగ్రెస్ కి రాజీనామా చేస్తూ ఇప్పటి నుండి హరిప్రియ, కారు గుర్తుకు పనిచేస్తూ ఇల్లందు నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరేస్తామని తెలియజేశారు.

మురళి నాయక్ గెలుపు కోసం విస్తృత ప్రచారం



నవతెలంగాణ-గూడూరు

మండలంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు మహబూబాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ గెలుపు కోసం శనివారం విస్తృత ప్రచారం చేపట్టారు. ప్రచారంలో భాగంగా మండలంలోని రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపుల వద్దకు వెళ్లి ఆరు గ్యారెంటీల కార్డులను అందజేస్తూ కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. బ్రాహ్మణపల్లి గ్రామం ఇప్పలతండలో ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో గూడూరు సొసైటీ చైర్మన్ చల్ల లింగారెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ ఏపూరి రవీందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నూనవత్ రాధ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, రాష్ట్ర మైనార్టీ నాయకులు యాకుబ్ పాషా, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ వేం వాసుదేవారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ నాయకులు బుడిగె సతీష్ గౌడ్, కన్నబోయిన వెంకన్న నాయకులు పాల్గొన్నారు.

అవినీతి పాలనను ప్రారదోలాలి : చల్లా లింగారెడ్డి



నవతెలంగాణ-గూడూరు

రాష్ట్రంలో బీఆర్ఎస్ అవినీతి పాలనను ప్రారదోలాలి, కల్వకుంట్ల కుటుంబాన్ని ఇంటికి పంపాలని గూడూరు సొసైటీ చైర్మన్ చల్ల లింగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో లింగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వచ్చాక రాష్ట్రంలో అవినీతి రాజ్యమైందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పై ప్రజలు తీవ్ర వెతక వ్యతిరేకతతో ఉన్నారని, ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందన్నారు. తెలంగాణ వస్తే నిధులు నియామకాలు వస్తాయని ఊహించిన యువతకు నిరాశ మిగిలిందని గ్రామాలలో బెల్ట్ షాపులు తప్ప మరేం అభివృద్ధి జరగలేదన్నారు. జరగనున్న ఎన్నికల్లో మహబూబాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి మురళి నాయక్‌ను గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా గూడూర్, భూపతిపేట, గాజుల గట్టు, ఇతర గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సమావేశంలో డాక్టర్ రవీందర్ రెడ్డి, ముక్కెశ్వర్ గౌడ్, అమరేందర్ రెడ్డి, చంద్రమౌళి, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్ఎస్



నవతెలంగాణ-బయ్యారం

ఇల్లందు నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని జగత్రావుపేట గ్రామపంచాయతీలోని బిరో నిమడవ, బోటితండాలో మహబూబాబాద్ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ బిందు నాయక్, ఎంపీపీ చేపూరి మౌనిక ఇంటింటి ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి భానోత్ హరిప్రియ నాయక్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చట్టసభలో కమ్యూనిస్టు ఎమ్మెల్యేలు ఉంటేనే ప్రజలకు ప్రయోజనం

- సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్





నవతెలంగాణ-గార్ల

ప్రజా పోరాటాలు నిర్మించే కమ్యూనిస్టులు చట్టసభలో ఉంటేనే పేదలు, మధ్యతరగతి ప్రజలు, కార్మికులు, రైతులు, కర్షకులకు న్యాయం జరుగుతుందని సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. ఇల్లెందు నియోజకవర్గం సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణ గెలుపును కోరుతూ మండలంలోని బుద్దారం, వెంకటాపురం, కసనల్ తండా, పినిరెడ్డిగూడెం తదితర గ్రామాలలో శనివారం కరపత్రాలతో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బూర్జువా పార్టీల తరపున గెలిచిన ఎమ్మెల్యేలు చట్టసభలలో ప్రజల కోసం ఏం మాట్లాడలేరని వారి స్వ ప్రయోజనాల కోసమే మాట్లాడుతూ సమయాన్ని వృథా చేసుకుంటున్నారని, గెలవకముందు ఒక పార్టీలో ఉంటూ గెలిచాక మరో పార్టీలోకి వెళుతూ నియోజకవర్గ ప్రజలు ఆత్మా అభిమానాన్ని తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. భూమి లేని పేదలు,వ్యవసాయ కూలీలు, ఇతర అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కూలీలకు న్యాయం జరగాలి అంటే కమ్యూనిస్టు పార్టీ నుండి దుగ్గి కృష్ణను భారీ మెజార్టీతో గెలిపిస్తే అసెంబ్లీలో పేదల హక్కులను కాపాడేందుకు కృషి చేస్తారని చెప్పారు. ఈ ప్రచారంలో మండల నాయకులు వి.వెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి, గుగులోత్ వశ్యా, జి.వీరభద్రం, నంద్యా, అయా శాఖల సభ్యులు, ఉప సర్పంచ్ భాగం లోకేశ్వరావు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

మండలంలో సీపీఐ(ఎం) అభ్యర్థి ప్రచారం

బయ్యారం : ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఒకరినొకరు విమర్శించుకునే బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒకే రకమైన విధానాలను అనుసరిస్తూ ప్రజలను దోచుకుని ఎన్నికల్లో వందల కోట్లు కుమ్మరిస్తున్నారని వీరందని ఓడించి నిరంతరం ప్రజా సమస్యల పోరాడే సిపిఐ(ఎం) అభ్యర్థి దుగ్గి కృష్ణను గెలిపించాలని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న అన్నారు. శనివారం మండలంలోని ఇసుకమేది, మిరియాలపెంట, నర్సాతండా గ్రామపంచాయతీలలో ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణ ప్రచారం నిర్వహించారు. మండలంలో సీపీఐ(ఎం) నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక వాగ్దానాలు ఇచ్చిందని 10 సంవత్సరాలు గడిచిన వాటిని నెరవేర్చకోలేక పోయిందని అన్నారు. దేశం ఆదోగతి పాలు కావడానికి 50 ఏళ్ళు ఏదైనా కాంగ్రెస్ పార్టీ పుణ్యమే అన్నారు. బీజేపీ,బీఆర్ఎస్, కాంగ్రెస్‌లోకి చెందిన అభ్యర్థులకు ఓట్లు వేస్తే ప్రజలు బాధలు మరింత పెరుగుతాయని అన్నారు. సిపిఐ(ఎం) అభ్యర్థి దుగ్గి కృష్ణ నిరంతరం ప్రజల కోసం పనిచేసే నాయకుడని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నంబూరి మధు, సీనియర్ నాయకులు మెరుగు వెంకన్న, రైతు సంఘం మండల కార్యదర్శి తిరుపతిరావు, సిఐటియూ మండల కార్యదర్శి వెంకన్న, మోహన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సరికొత్త వరవడికి నాంది పలకాలి : జడ్జి చంద్రశేఖర్



నవతెలంగాణ-మహబూబాబాద్

విద్యాధికులు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు పరిపాలకులను ఎంపిక చేసుకోవడంలో విచక్షణతో అత్యధిక మంది ఓటు హక్కు వినియోగించుకొని సరికొత్త వరవడికి నాంది పలకాలని జిల్లా ప్రిన్సిపల్ జడ్జి చంద్రశేఖర్ ప్రసాద్ పిలుపు నిచ్చారు.శనివారం జిల్లా కేంద్రంలోని కోర్టులో భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఓటు హక్కు నమోదు పెంచడంలో భాగంగా చేపట్టిన స్వీప్ కార్యక్రమాన్ని జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంకతో కలిసి ప్రిన్సిపల్ జడ్జి పాల్గొని మాట్లాడారు. ఓటింగ్ శాతం పెంచేందుకు చేపడుతున్న కార్యక్రమాల పట్ల జిల్లా ఎన్నికల అధికారి కృషిని ప్రశంసించారు.సమాభావంతో చేపడుతున్న స్వీప్ కార్యక్రమాలు ప్రజలను ఆలోచింప చేస్తున్నాయన్నారు. విద్యావంతులే ఓటు హక్కును వినియోగించుకోలేకపోతున్నారని జగమెరిగిన సత్యంగా పేర్కొన్నారు. కానీ ఇది రాజ్యాంగం కల్పించిన గొప్ప వరం అని నిర్లక్ష్యం వహిస్తే సమాజం నష్టపోతుందన్నారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ అక్షరాస్యుల కంటే నిరక్షరాసులే ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని ఇది సమాజానికి సిగ్గుచేటుగా భావించాలన్నారు. ఓటువేయడం అనేది సామాజిక బాధ్యతగా గుర్తుంచుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాలలోనే ఓటు వేసేందుకు నిర్లక్ష్యం చూపుతున్నారని అందుకే స్వీప్ కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ స్వీప్ నోడల్ అధికారి ఆధ్వర్యంలో స్వీప్ ప్రచార స్టిక్కర్లను ఆవిష్కరించారు. తెలంగాణ సాంస్కృతిక సారధులు తమ కళా ప్రదర్శన ద్వారా ఓటు హక్కు నమోదు పై ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటస్వామి న్యాయవాదులు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-గార్ల

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో ఏర్పాటు చేసిన 14 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ సిఇవో సింగు వెంకటేశ్వర్లు కోరారు. మండలంలోని పలు సెంటర్లలో ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం రైతులతో కలిసి ప్రారంభించారు. గార్ల 2, గండి, రాంపురం, చంద్రగిరి,పెద్ద కిష్టాపురం, దుబ్బగూడెం, ముల్కనూర్, గుంపెళ్ల గూడెం,సత్యనారాయణ పురం, సీతంపేట, శేరిపురం,పుల్లూరు, పోచారం సెంటర్లలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎ- గ్రేడ్ ధాన్యంకు 2203 రూపాయలు, కామన్ గ్రేడ్ ధాన్యంకు 2183 రూపాయల మద్దతు ధరకు నాణ్యమైన ధాన్యంను కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని మండల రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం సిబ్బంది భీముడు, రాజేష్,హెచ్ రవి, చంద్ర శేఖర్, భద్రమ్మ, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది

- కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరా

నవతెలంగాణ-జఫర్‌గడ్

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి వస్తుందని స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర ధీమా వ్యక్తం చేశారు. మండలంలో రఘునాథ్‌పల్లి, కూనూర్, కోనయిచలం, తీగారం గ్రామాలలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రచ్చబండ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, తనను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను వెంటనే అమలు చేస్తామని తెలిపారు. గ్యారంటీ పథకాలను గురించి ప్రతి ఒక్కరికి కార్యకర్తలు అవగాహన కల్పించి కాంగ్రెస్‌కు ఓటేసేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల మండల ఇంచార్జ్ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బిక్షపతి, నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాలఎల్లయ్య ఎంపీటీసీ సంధ్యా శ్రీనివాస్, మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య, ఉప సర్పంచ్ కోట అనిల్, అశోక్, కడబోయిన తిరుపతి, కాంగ్రెస్ కార్యకర్తలు మంచాల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఇనుగుర్తి

ఇనుగుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ గ్రామ శాఖఇంటింటి ప్రచారం నిర్వహించింది. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని నాయకులు పేర్కొన్నారు. పార్టీ మేనిఫెస్టోలో ఆరు గ్యారంటీలను ఓటర్లకు వివరించారు. బీఆర్ఎస్ వైఫల్యాలను ఓటర్లకు వివరిస్తూ రానున్న ఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటేసి, కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్‌ను భారీ మెజారిటీ గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి, దేవులపల్లి వెంకన్న, వల్లముల మురళి, ఎంపిటిసి రజిని కుమార్, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఒర్రె కవిత, జిల్లా నాయకులు చిన్నాల కట్టయ్య, కొట్టం మహేందర్, చట్టబోయిన యాకన్న, గంజి శ్రీనివాస్ రెడ్డి చిన్నాల వెంకన్న, టౌన్ యూత్ అధ్యక్షుడు గందు అజయ్, కొట్టం చరణ్, మాంకాళి రాము, కూటికంటి కిరణ్, రాజ్ కుమార్, ఎండి ఖలీల్, మంకాలి యాకన్న, కుంచాల రమేష్, గట్టి గొర్ల వెంకన్న, బొల్ల సోమన్న, సందీప్, సంతోష్ కాంగ్రెస్ గ్రామ, మండల యూత్ నాయకులు, మైనారిటీ వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ముమ్మర ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం

కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య గెలుపును కాంక్షిస్తూ శనివారం మండల కాంగ్రెస్ నాయకులు గోడౌన్‌లో హమాలి వర్కర్లని కలిసి చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ములకూరి వీరారెడ్డి, సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, బాలజీపేట సొసైటీ డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి: ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క

సీతక్కకు అడుగడుగునా జన నీరాజనాలు

నవతెలంగాణ-తాడ్వాయి

నాడు స్వాతంత్రం తెచ్చిన పార్టీ, నేడు తెలంగాణ ఇచ్చిన పార్టీ ఆలోచించి ఆదరించి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. శనివారం మండలంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క ప్రచారంలో భాగంగా వెంగళపూర్, నార్లాపూర్, కాల్వపల్లి, ఊరట్టం, రెడ్డి గూడెం, మేడారం గ్రామాలలో ఆరు గ్యారెంటీలను ప్రజలకు తీసుకెళ్తూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రజలు సీతక్కవు అడుగడుగునా నీరాజనాలు తెలుపుతూ బతుకమ్మలతో పూలమాలలతో స్వాగతం పలుకుతూ డోలు వాయిద్యాలతో నృత్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా సీతక్క మాట్లాడుతూ తనను ఓడించేందుకు కుట్రలు చేస్తున్నారంటూ ఆరోపించారు. అయినా ప్రజలు తన వైపు ఉన్నారని స్పష్టం చేశారు. ఎవరికి ఓటు వేస్తే బాగుంటుందని అనుకుంటారో వారికి ఓటు వేయాలని చెప్పారు. కరోనా కష్టకాలంలో, వరదలు చుట్టుముట్టినప్పుడు ఎవరు మీకు సేవలు అందించారు. ఒకసారి గుర్తు చేసుకోవాలని కోరారు. తాను ప్రజా సమస్యలను లేవనెత్తుతున్నానని సీఎం కేసీఆర్ నా గొంతు నొక్కేయాలని చూస్తున్నాడని మండిపడ్డారు. సీఎం కేసీఆర్‌కు వంగివంగి సలాం చేసే వాళ్ళు కావాలన్నారు. ఎన్ని కుట్రలు చేసినా ఎగిరేది ములుగులో కాంగ్రెస్ పార్టీ జెండానేనన్నారు. నాకు ఓటు వేసి గెలిపిస్తే మళ్లీ నేను మంత్రిగా మీ ఊరికి వస్తా అని సీతక్క అన్నారు. నియోజక ప్రజలందరికీ నేను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పోడు భూముల గురించి నిలదీశానని, తనకు ఎదురే లేకుండా ప్రశ్నించకుండా ఉండేందుకు తనను ఓడించాలని ప్లాన్ చేస్తున్నారంటూ ఆరోపించారు. దోచుకున్న సొమ్మును దాచుకోవడమే బీఆర్ఎస్ పార్టీ పని అంటూ ఆమె విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ వాళ్లు డబ్బులను నమ్ముకున్నారని, నేను ప్రజలను నమ్ముకున్నానని చివరికి గెలిచేది ప్రజలే అనేది మరిచిపోవద్దని హితవు పలికారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, పిఎసిఎస్ చైర్మన్ పులి సంపత్‌గౌడ్, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోలెబోయిన సృజన, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు అర్రెం లచ్చు పటేల్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, మాజీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ ముజఫర్ హుస్సేన్, యూత్ అధ్యక్షులు కోడి సతీష్, ముత్తినేని లక్ష్మయ్య, బాగే నర్సింహులు, చర్ప రవీందర్, డైరెక్టర్లు యానాల సిద్ది రెడ్డి, యాషాడపు మల్లయ్య, సర్పంచ్‌లు ఊకే మౌనిక, ఎల్లబోయిన ఝాన్సీ రాంబాబు, జంగా వెంకటరామిరెడ్డి, మాజీ సర్పంచ్ లంజపెల్లి నరసయ్య, ములుగు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మద్దూరు మాధవి రాజు, రాములు, నార్లపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు మొక్క శ్రీనివాస్, నాయకులు పులి రవి గౌడ్, తండాల శ్రీను, బొజ్జ అరుణ్, ఎనగంటి రామయ్య, కట్కూరి భాస్కర్, మడకం శోభన్, రాపోలు సంజీవరెడ్డి, కుక్కల ఉప్పలయ్య కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలి

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. శనీవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈసం దర్భంగా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తమకు వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రం నిర్వహిస్తున్నామని, భూపాల్ పల్లి లోనీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 7 పోస్టల్ బ్యాలెట్ బూత్ లు ఇందులో (రెండు బూత్‌లు భూపాలపల్లి నియోజ కవర్గానికి రెండు బూత్‌లు ఉమ్మడి వరంగల్ జిల్లా నియోజకవర్గాలకు రెండు బూత్‌లు ఉమ్మడి కరీంనగర్ జిల్లాల నియోజకవర్గాలకు 1 బూత్ ఇతర నియోజకవర్గాలకు), పోలీస్ సిబ్బంది కోసం ఓల్డ్ జిల్లా పోలీస్ కార్యాలయంలో 1 పోస్టల్ బ్యాలెట్ బూత్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే వారు 12 రకాల ఫోటో గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి తమ వెంట తీసుకుని వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది ఎలాంటి పొరపాట్లు జరగకుండా నిర్ణీత నమూనా ఫారాలలో సమాచారాన్ని పూర్తి చేయాలని సూచించారు. భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నందు 656 మంది, ఇతర నియోజకవర్గాల నుండి1832 మంది మొత్తం 2488 మంది ఫారం 12 సమర్పించిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ను నవంబర్ 26, 27 ఇంకా ఎవరైనా మిగిలితే 28, 29 తేదీలలో కూడా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : Smt. DANASARI ANASUYA SEETHAKKA, H. No. 1-98 Jaggannapet Village, Mulugu Mandal of Mulugu District. 506343.

Name of Political Party: **INDIAN NATIONAL CONGRESS**

(Independent candidates should write "Independent" here)

Name of Election: **GENERAL ELECTIONS TO THE TELANGANA LAGISLATIVE ASSEMBLY, 2023**

* Name of Constituency: **109-MULUGU (ST)**

I, **DANASARI ANASUYA SEETHAKKA** (name of candidate), a candidate for the above mentioned election; declare for public information the following details about my criminal antecedents:

A) PENDING CRIMINAL CASES

Sl No.	Name of the Court	Case No. and dated	Status of Case(s)	Section of Acts concerned and brief description of offence(s)
1	**1-JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, (CRIMINAL COURT FOR AGENCY AREAS) BHADRACHALAM**	**CASE NO : CC/335/2023 FIR DETAILS: Cr.No.171/ 2022 BURGAMPAHAD PS, BADRADRI KOTHAGUDEM**	**PENDING TRIAL**	**U/sec.143,149,341-IPC UNLAWFUL ASSEMBLY AND WRONGFUL RESTRAIN**
2	**SPI SESSIONS COURT FOR TRIAL OF MPS/ MLAS HYD**	**CASE NO: NOT KNOWN FIR DETAILS: Cr.No.012/2022 SAIFABAD PS, HYDERABAD**	**AD PREVENTIVE ARREST**	**151CrPC STAGED DHARNA BY RAISING SLOGANS DEMANDING THE GOVERNMENT TO INITIATE MEASURES TO REVOKE THE G.O 317 PERTAINING TO TELANGANA PUBLIC EMPLOYMENT AND ZONAL SYSTEM OF ALLOCATION OF JOBS**
3	**SPI SESSIONS COURT FOR TRIAL OF MPS/ MLAS HYD**	**CASE NO: NOT KNOWN FIR DETAILS: Cr.No.301/2021 SAIFABAD, HYDERABAD**	**AD PREVENTIVE ARREST**	**151CrPC GAVE SLOGANS AGAINST THE GOVERNMENT OF A.P. AND DEMANDED FOR PASS THE TELANGANA BILL IN ASSEMBLY FOR SEPARATE**
4	**SPI SESSIONS COURT FOR TRIAL OF MPS/ MLAS HYD**	**CASE NO: NOT KNOWN FIR DETAILS: Cr.No.07/2017 MULUGU PS, MULUGU**	**PREVENTIVE ARREST & RELEASED**	**151CrPC DAMAGE THE GOVERNMENT BOARDS BY PASTING MULUG NAME STICKERS ON THE JAYASHANKAR NAME AND CAUSED NUISANCE IN THE PUBLIC AND MADE AGITATIONS TO DECLARE MULUG DISTRICT BY THE GOVERNMENT.**
5	**SPI SESSIONS COURT FOR TRIAL OF MPS/ MLAS HYD**	**CASE NO: NOT KNOWN FIR DETAILS: Cr.No.49/2011 S AIFABAD PS HYDERABAD**	**AD PREVENTIVE ARREST**	**151CrPC GATHERED AT IN FRONT OF AP SECRETARIAT, HYDERABAD, AND GAVE SLOGANS AGAINST THE GOVERNMENT OF A.P. AND DEMANDED FOR SEPARATE TELENGANA STATE AND THEY WERE SQUATTED ON THE ROAD AND ALSO THEY TRIED TO OBSTRUCT THE FREE FLOW OF THE TRAFFIC**
6	**SPI SESSIONS COURT FOR TRIAL OF MPS/ MLAS HYD**	**CASE NO: NOT KNOWN FIR DETAILS: Cr.No.789/2010 SAIFABAD PS HYDERABAD**	**AD PREVENTIVE ARREST**	**151CrPC GAVE SLOGANS AGAINST THE GOVERNMENT STATING THAT LEADERS OF RAITHU SANGHAM WERE ARRESTED ILLEGALLY AND DEMANDED THEIR RELEASE.**

B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

Sl No.	Name of Court & punishment impose	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
01	**NIL**	**NIL**	**NIL**

* In the case of Election to Council of states or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/-

DANASARI ANASUYA SEETHAKKA

కార్మికుల సమస్యలపై సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి జీఎస్ఆర్‌కు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-కోల్ బెల్ట్

భూపాలపల్లి ఏరియా కేటికే-6 గనిలో సీపీఐ, ప్రజా సంఘాలు బలపరిచిన భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు సింగరేణి కార్మికులను ఓటు అభ్యర్థించారు. ఏఐటియుసి, ఐఎన్‌టీయుసి నాయకులతో కలిసి సత్తన్న కేటికె-6 తో పాటు ఎస్ అండ్ పి సి ఆఫీసులో సెక్యూరిటీ సిబ్బందిని కలిసి ఓటు అభ్యర్థించారు. ఈసందర్భంగా కాంటాక్ట్ కార్మికుల సంఘం (సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు కంపేటి రాజయ్య ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై సత్తన్నకు



వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్తన్న మాట్లాడుతూ డిసెంబర్ లో ఏర్పడనున్న కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సింగరేణి కార్మికుల, కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై దృష్టి సారిస్తామని, వారి సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళిని మీడియా తూచా తప్పకుండా పాటించాలి

నవతెలంగాణ-ములుగు



ఎన్నికల ప్రవర్తన నియమాలను ప్రింట్ , ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా తూచా తప్పకుండా పాటించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు రత్నాకర్ ఝా అన్నారు. శనివారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ను (ఎంసీఎంసీ)ను, ఎన్నికల సాధారణ పరిశీలకులు రత్నాకర్ ఝా, ములుగు అసెంబ్లీ నియజకవర్గ రిటర్నింగ్ అధికారి అంకిత్ తో కలిసి తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎన్నికల సందర్భంగా ఎంసిఎంసి ద్వారా చేపడుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంసిఎంసి కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేశారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు రత్నాకర్ ఝా మాట్లాడుతూ ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనల వంటి వాటి పై తక్షణమే స్పందించడం జరుగుతుందని లోకల్ ఛానెల్స్ లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని సూచించారు. వార్తా పత్రికలు, ఈ-పేపర్‌లు, టెలివిజన్ ఛానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్ లు, సోషల్ మీడియా, సంక్షిప్త సందేశాలు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసిఎంసి నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ముందుగా జిల్లాకు విచ్చేసిన ఎన్నికల సాధారణ పరిశీలకులకు రత్నాకర్ ఝా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ వసంతరావు, జిల్లా పౌర సంబంధాల అధికారి యండి రఫిక్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, ఎంసిఎంసి కమిటీ మెంబర్ ఎస్. శ్రీధర్, కొత్తపల్లి ప్రసాద్ రావు, ఈడిఎం దేవిందర్, ఎస్. సత్యనారాయణ నాయబ్ తహశీల్దార్, సోషల్ మీడియా ఇంచార్జి సయ్యద్ అబ్దుల్ రహీం, ఎస్.భవిత సీనియర్ అసిస్టెంట్, సురేష్, శ్రీనివాస్, ఫిరోజ్ పాషా, బి.వెంకటేశ్వర్లు అడ్మిన్ అసిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

సజావుగా పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు: ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేష్‌మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

సజావుగా పోలింగ్ నిర్వహణకు పకడ్బంధీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. శనివారం సమీకృత కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు పై కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎన్నికల పోలింగ్ సమయంలో మైక్రో అబ్జర్వర్లను భూపాల్‌పల్లి నియోజకవర్గం వారు కాకుండా ములుగు , హన్మకొండ నుండి ఉన్నవారిని ఎంపిక చేసి వారికి నియామకం అందించే అవసరమైన శిక్షణ అందించాలని సూచించారు. భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం లో ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు వారి ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన బ్యాలెట్ పత్రాలను ఇతర నియోజకవర్గం అధికారుల నుంచి రాత్రి కల్లా తెప్పించుకొని, 2 రోజులలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, దీనికి సంబంధించి ప్రతి ఒక్కరికి సమాచారం అందించాలని సూచించారు. అసెంబ్లీ పోలింగ్ నిర్వహణకు సంబంధించి ఈవిఎం యంత్రాలు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు రిసెప్షన్ కేం ద్రాలను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, భూపాల్‌పల్లి నియోజకవర్గం లో 23 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున ప్రతి పోలింగ్ కేంద్రంలో రెండు బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదనపు బ్యాలెట్ యూనిట్లను ఏ విధంగా కనెక్ట్ చేయాలో ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి వాహనానికి జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేసి ట్రైలర్ నిర్వహించాలని, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద టెంప్ట్ ఏర్పాటు చేయాలని భోజన వసతులు కల్పించాలన్నారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భూపాలపల్లి రిటర్నింగ్ అధికారి రమాదేవి, ఎన్నికల నోడల్ అధికారులు, తహసిల్దార్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సత్తన్న జన సునామీలో బీఆర్ఎస్ గల్లంతే



జీఎస్సార్ ప్రజా దీవెన యాత్ర లో కర్ణాటక ఆరోగ్య శాఖామంత్రి డాక్టర్ దినేష్ గుండురావు

నవతెలంగాణ-గణపురం

జనసునామీని చూస్తుంటే, బీఆర్ఎస్ పార్టీ గల్లంతేనని కర్ణాటక హెల్త్ మినిస్టర్ డాక్టర్ దినేష్ గుండూరావు అన్నారు. సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు చేపట్టిన ప్రజా దీవెన యాత్ర 33వ రోజు గణపురం మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయతీతో పాటు లక్ష్మారెడ్డిపల్లి, కర్కపల్లి, గాంధీనగర్, మైలారం, బుర్రకాయలగూడెం, గణపురం మండల కేంద్రం తో పాటు భూపాలపల్లి రూరల్ మండలంలోని శ్యామ్ నగర్ గ్రామాలల్లో గణపురం, భూపాలపల్లి మండలాల అధ్యక్షులు రేపాక రాజేందర్, సుంకరి రామచంద్రయ్య ఆధ్వర్యంలో సాగింది. ఈ ప్రజా దీవెన యాత్రలో ముఖ్య అతిథులుగా కర్ణాటక రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దీపక్ గుండూ రావు తో పాటు కర్ణాటక రాష్ట్రం మాలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే కేవై నంజే గౌడ పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రూపొందించిన ఆరు గ్యారెంటీ పథకాలతో కూడిన కరపత్రాన్ని ఇంటింటికి తిరుగుతూ అందజేశారు. అనంతరం చెల్పూర్ గ్రామ బస్టాండ్ సెంటర్ లో నిర్వహించిన పబ్లిక్ కార్నర్ మీటింగ్‌లో మినిస్టర్ డాక్టర్ దినేష్ గుండూ రావు మాట్లాడుతూ.. ఇప్పుడు ఇక్కడ సత్తన్న జనసునామిని చూస్తుంటే భూపాలపల్లి లో బీఆర్ఎస్ పార్టీ గల్లంతయినట్లు అనిపిస్తుందని, భూపాలపల్లి లో గండ్ర సత్యనారాయణ రావు భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలువబోతున్నారన్నారు. మీఅందరి ఆశీర్వాదం, అదష్టం ఉంటే సత్తన్న మినిస్టర్ కూడా అవుతారని, విజయోత్సవ ర్యాలీకి మళ్లీ వస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే కేవై నంజే గౌడ మాట్లాడుతూ. ప్రజలు కర్ణాటకలో కాంగ్రెస్ కు అధికారం ఇచ్చారు. తెలంగాణలో, దేశంలో కూడా ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వబోతున్నారన్నారు. డిసెంబర్ 9న సత్తన్న ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారని, మీ ఆశీర్వాదం, అదష్టం ఉంటే మంత్రిగా కూడా అవుతారని అన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయినప్పటికీ, నిత్యం ప్రజల్లో ఉంటూ సేవలు చేస్తున్న సత్తన్న కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.అనంతరం గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ. భూపాలపల్లిలో అధికార, ధన బలంతో ఓట్లడగడానికి మీ ముందుకు రమణారెడ్డి వస్తున్నాడని, మీ ఓటుతోనే వారికి తగిన బుద్ధి చెప్పండని సూచించారు.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు.

సొంత గూటికి చేరుకున్న చెల్పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనకరాజు

చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి కనకరాజు శనివారం జీఎస్సార్ ప్రజా దీవెన యాత్రలో కర్ణాటక రాష్ట్ర హెల్త్ మినిస్టర్ దీపక్ గుండూ రావు ఎమ్మెల్యే నంజే గౌడ, గండ్ర సత్యనారాయణరావుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. సత్తన్న గెలుపు కోసం అహర్నిశలు కషి చేస్తానని ఈ సందర్భంగా కనకరాజు తెలిపారు.

మంథనిలో శ్రీధర్ బాబు గెలుపు ఖాయం

కాటారం:

మంథని నియోజకవర్గంలో శ్రీధర్ బాబు గెలుపు ఖాయమని కర్ణాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేష్ గుండారావు అన్నారు. ఈ సందర్భంగా కాటారం మండలం దేవరంపల్లి గ్రామంలో దుద్దిళ్ శ్రీధర్ బాబు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి దినేష్ గూండారావు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని,. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అసంపూర్తి పథకాలతో ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా అమలు చేసి తీరుతారని పేర్కొన్నారు మంథనిలో శ్రీధర్ బాబు గెలుపు ఖాయమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీస్తుందని తాము చాలాచోట్ల విన్నామన్నారు. తెలంగాణలోని కెసిఆర్ కుటుంబ పరిపాలన పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు దండు రమేష్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ గద్దె సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పనులు పథకాలు ముందుకు సాగాలంటే కేసీఆర్ సర్కార్ రావాలి: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

నవతెలంగాణ-మల్హర్ రావు

పనులు, పథకాలు,ముందుకు సాగాలంటే మళ్ళీ కేసీఆర్ సర్కారే రావాలని, నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే అనేక మంచి పనులే చేశానని, ఎంతో మందికి సాయం అందించానని అయినా కాంగ్రెసోళ్లు తనను చెడ్డోనిగా చిత్రీకరించే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ వాపోయారు.అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బాగంగా శనివారం మంథని మండలం ఖానాపూర్ గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు ఎమ్మెల్యేగా, ఈనాడు జెడ్పీ చైర్మన్‌గా ఖానాపూర్ గ్రామానికి అనేక అభివద్ధి చేశానని గుర్తు చేశారు. మంథని నుంచి ఎల్ మడుగు వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలనే ఆలోచనతో ఇప్పటికే బండ్ల మడుగు దాకా రోడ్డు వేశామన్నారు. అలాగే నల్లవాగుపై కల్వర్టు నిర్మించి రైతుల కష్టాలు తీర్చామన్నారు. ఇలాంటి అభివద్ధి పనులే కాకుండా ఎంతో మంది పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్లు, విద్యార్థుల చదువులు, ఆస్పత్రులకు సాయం, మధ్యాహ్న బోజనాలు పెట్టి విద్యార్థుల ఆకలి తీర్చామని ఆయన తెలిపారు.



అనేక సేవలు, అభివద్ధి పనులు మీ కళ్ల ముందే కన్పిస్తుంటే కాంగ్రెసోళ్లు మాత్రం వంద అంబండాలు వేస్తున్నారన్నారు. మీ ఇంటి బిడ్డగా ఆదరించి ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే పేరు నిలబెట్టుకునేలా అభివద్ధి, సేవలు అందిస్తానని ఆయన భరోసా ఇచ్చారు.

మాజీ నక్సలైట్లకు పల్లెల్లో పనేంటి..

మహాముత్తారం:

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మహాముత్తారం మండలం, మహముత్తారం, మహబూబ్‌పల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ.. రెండు రోజుల క్రితం మీనాజీపేటలో మంథని ముత్తారం మండలం ఓడేడ్‌కు చెందిన మాజీ నక్సలైట్, సర్పంచ్ ఇక్కడి బీఆర్ఎస్ నాయకులతో గొడవ పడి వేలుకు చిన్న గాయం చేసుకుని పుట్ట మధూ నీఅంతుచూస్తా...కాంగ్రెస్ కార్యకర్తల్లారా బీఆర్ఎస్ నాయకుల ఇండ్లపై దాడులు చేయండి అంటూ నినాదాలు చేసిన తీరులో ఎంత కుట్ర దాగి ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. మీనాజీపేటలో జరిగిన సంఘటనలో తన అంతుచూస్తానని మాట్లాడటం వెనుక పెద్ద కుట్ర ఉందని, ఓ బీసీ బిడ్డగా ఈ స్థాయికి ఎదిగితే రాజకీయంగా అడ్డు ఉన్నాడని, తాను లేకపోతే ఇక అడ్డు ఎవరు ఉండరని కాంగ్రెస్ అభ్యర్థి భావిస్తున్నాడన్నారు. మీ కళ్ల ముందే ఎంపీపీగా జెడ్పీటీసీగా ఎమ్మెల్యేగా, జెడ్పీ చైర్మన్‌గా ఎదిగిన తాను ఏ తప్పు చేయకపోయినా 15ఏండ్లుగా కాంగ్రెసోళ్లు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు... పథకాలు, సేవలు ముందుకు సాగాలంటే కేసీఆర్ సర్కార్ రావాలన్నారు. గొప్పగా ఆలోచన చేసి తనను ఆదరించి ఆశీర్వదిస్తే ఐదేండ్లు మీ సేవకుడిగా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే గుంజపడుగు గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేస్తా..

ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్‌బాబుకు జన నీరాజనాలు

నవతెలంగాణ-మల్హార్‌రావు

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంథని నియోజకవర్గంలో మండలం, గ్రామం అనే తేడా లేకుండా ఎక్కడికెళ్లినా ప్రజలు జన నీరాజనాలు, పూలవర్షాలు కురిపిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్‌బాబుకు ఘనస్వాగతం పలుకుతున్నారు. దీంతో కాంగ్రెస్ నాయకులు జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజయం ఇక ఖాయమని, మెజార్టీ కోసమే తమ ఆర్భాటామని అంటున్నారు. శనివారం మంథని మండలంలోని గుంజపడుగుతోపాటు పలు గ్రామాల్లో గడపగడపకు శ్రీధర్ బాబు ఆరు గ్యారంటీలపై విస్తతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దుద్దిళ్ల మాట్లాడారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గుంజపడుగు గ్రామాన్ని మండలంగా మారుస్తానని, గురుకుల పాఠశాలలతోపాటు ప్రజలకు ఉపయోగపడే ఫంక్షన్ హాళ్లు ఏర్పాటు చేస్తానన్నారు. కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. ఈకార్య క్రమంలో మంథని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో హామీలు అమలు చేస్తాం

మహాముత్తారం:

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో మేని



ఫెస్టోలో ఇచ్చిన హామీలన్ని అమలు చేస్తామని దుద్దిళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్ బాబు అన్నారు.శనివారం మహాముత్తారం మండలంలోని ములుగు పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం లో పాల్గొని మాట్లాడారు. .కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన కేవలం 100 రోజుల్లో ఇచ్చినా ఆరు గ్యారెంటీ పథకాలను అమల్లోకి తీసుకువచ్చి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల తరపున నిలబడుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాలొన్నారు.

c
m
y
k

ఆత్మరక్షణకు కరాటే నేర్చుకోవాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

విద్యార్థులు తమ ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి అన్నారు. శనివారం కాశిబుగ్గలోని శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్ లో కరాటే శిక్షణ అకాడమీని జీకేఐ కరాటే ఇన్‌స్పెక్టర్ వంశీతో కలిసి శశిధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా కరాటే నేర్చుకోవడం వల్ల శారీరక మానసిక దృఢత్వం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రోజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రజల ఆశీస్సులే ఆరూరి గెలుపుకు దీవెనలు

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ కు ప్రజల ఆశీస్సులే ఆయన గెలుపుకు దీవెనలను అని ఈ ఎన్నికల్లో మూడోసారి లక్షఓట్ల మెజారి టి ఖాయమని బీఆర్ఎస్ వరంగల్ అధికార ప్రతినిధి అంబాల ఉదయ్‌కిరణ్ తెలిపారు. మండల కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన ఎన్నికల నియమావళి అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ వేల కోట్ల నిధులు వెచ్చించి,నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసిన అరూరి రమేష్ ను ప్రజలు ఆశీర్వదించి అఖండ విజయం అందించడానికి తయారయ్యారన్నారు.డిసెంబర్ 3న వచ్చే ఫలితాలలో ఆ ఫలితం ఆయన గెలుపుతో తెలిపోతుందని చెప్పారు. ఈ కార్యక్రమంల ఇంచార్జీ కరిమిల్ల బాబురావు మాజీ జెడ్పిటిసిలు మేడిశెట్టి రాములు, పంతులు నాయక్, వైస్ ఎం పీపీ ఎర్రబెల్లి రాజేశ్వరరావు, మండల అధ్యక్షుడు రంగు కుమార్, చైర్మన్ గొర్రె దేవేందర్, వెంకట్రాజం, బొట్లమధు,సంతోష్,రూప్లానాయక్,రవినాయ క్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరికలు

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండలంలోని అనంత సాగర్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజు పార్టీ కండువా కప్పిస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, 55వ డివిజన్ నాయకుడు గడ్డం శివరాంతో పాటు100 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపుతోనే పేదల సంక్షేమం

కాంగ్రెస్ గెలుపుతోనే పేదల సంక్షేమం సాధ్యమని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నన్నెంశెట్టి స్వామి అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తిలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, మాజీ డివిజన్ అధ్యక్షుడు ఆరెల్లి వెంకటస్వామి, మాజీ జెడ్పీటీసీ పోతరాజు ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్‌లు బల్సుకూరి శ్రీనివాస్, సాయిని రాంరాజు, మాజీ దేవస్థానం చైర్మెన్ జన్ను రవీందర్, పుల్ల రవీందర్, దూడల ప్రకాష్, గొర్రె కిరణ్ పాల్గొన్నారు.

నైపుణ్యాల మెరుగుదలతోనే గొప్ప అవకాశాలు

- **కిటోలిట్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు హిమశ్రీదేశాయ్**

నవతెలంగాణ-హసన్‌పర్తి



నైపుణ్యాల మెరుగుద లతోనే విద్యార్థులకు గొప్ప అవ కాశాలు అని కిటోలిట్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వ్యవస్థా పకురాలు హిమశ్రీదేశాయ్ అన్నారు. మండలంలోని కిట్స్ ఇంజనీరింగ్ సివిల్ సెమినార్ హాలులో ఎంపవరింగ్ అకాడమిక్ ఎక్సలెంట్ ఇంటిగ్రేటింగ్ రీసెర్చ్ ఎంటర్ ప్రిన్యూర్‌షిప్, గ్రాంట్ రైటింగ్ ఫర్ స్టూడెంట్ సక్సెస్‌పై ఎఫ్‌డీపీ ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ రీసెర్చ్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ సదస్సును ఆమె జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించి మాట్లాడారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌పై నైపుణ్యం సాధించడానికి అధ్యాపకులు తప్పనిసరిగా విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్‌లో ముఖ్యంగా డిజైన్ (ఫ్యాబ్రికేషన్), ఎలక్ట్రానిక్ పార్ట్ (టంకం వంటివి), కంప్యూటర్ భాషల ద్వారా ప్రోగ్రామింగ్, మార్కెటింగ్ ద్వారా వ్యాపారం చేయడానికి దోహదపడుతుందన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఎడ్జ్ కటింగ్ టెక్నాలజీలలో నైపుణ్యం సాధించడం ద్వారా సరికొత్త ఆవిష్కరణల ద్వారా ఉత్తమ పారిశ్రామికవేత్తలుగా మారడానికి విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఫౌండర్స్ ల్యాబ్ హైదరాబాద్ సహవ్యవస్థాపకుల శకుంతల, వివిధ విభాగాల హెచ్‌ఓడిలు, డీన్‌లు, సెంటర్ ఫర్ ఐస్యేర్ అర్ఈ-హెడ్, ప్రొఫెసర్ కె.రాజనరేందర్ రెడ్డి, ప్రొఫెసర్ కె.వేణుమాధవ్, సీఈఓ ప్రొఫెసర్ వి.రాజగోపాల్, ప్రొఫెసర్లు ఎం.రఘురాం, ఎం.రాజు, పి.నిరంజన్, ఎం.శ్రీకాంత్, శ్రీకాంత్‌పబ్బ, ఎస్.నర్సింహరెడ్డి, డాక్టర్ కె.శివశంకర్, కిట్స్ పీఆర్ఓ డాక్టర్ డి.ప్రభాకరాచారి, 281 మంది అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

వరంగల్ తూర్పులో గెలుపుకోసం ఎవరి వేట వారిదే..

- **ప్రధాన పార్టీలో కొనసాగుతున్న ఇదే తంతు**
- **ఓట్లర్లకు గాలం వేస్తున్న నాయకులు**
- **సామాజిక వర్గంపైనే ప్రత్యేక దృష్టి**



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పులో శాసనసభ ఎన్నికల్లో అన్ని ప్రధాన పార్టీలు గెలుపే లక్ష్యంగా సర్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. పోలింగ్ నాలుగు రోజుల ముందు ఉండగా ప్రత్యర్థి పార్టీ కంటే ఎక్కువ ఇస్తామని తమకే ఓటు వేయాలని వివిధ పార్టీల నాయకులు ప్రలోభాలకు గురి చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఈసారి ఓటర్లు కూడా వీలైనంత రాబట్టుకునేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారా అని పిస్తోంది. ఒకవేళ పైసలు తీసుకొన్నపిటికి ఎవరికి ఓట్లు వేస్తారో తెలియని పరిస్థితి ఉంది. పో లింగ్ కేవలం ఐదురోజుల్లో ఉండగా ప్రత్యక్ష ప్రచా రంతో పాటు సామాజిక మాధ్యమాలో అనుకూల వ్యతిరేక ప్రచారాలు ముమ్మరమయ్యా యి. ఇప్పటికే ప్రధాన పార్టీల నాయకుల డబ్బులను తమ విధేయుల ఇళ్లల్లో దాచి పెట్టినట్టు సమాచారం.ఓటుకు ఇంత ఇవ్వాలని వాగ్దానం చేయిస్తూ ఆయా డివిజన్లలో ముఖ్య నాయకులకు ముందస్తుగా కొంత మొత్తం ఇచ్చి ప్రమాణం చేయిస్తూ వారి ఓట్లు అన్ని గంపగుత్తగా తమ పార్టీకే వేసేలా చూడాలని కిందిస్థాయి నాయకులకు ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇస్తున్నట్లు పలువురు గుసగుసలు లాడుకుంటున్నారు. ఈసారి ఓటర్లు మూటలు ముట్టజెప్పినప్పటికీ ప్రధాన పార్టీల్లో ఎవరికి ఓటు వేస్తారో ఓటరు నాడి తెలియక ప్రధాన పార్టీల అభ్యర్థులు సందిగ్ధంలో పడుతున్నట్లు అనుకునే వారు లేక పోలేదు.

ఈసారి చేరికలతో ఓట్లు కలిసొచ్చేనా..!

శాసనసభ ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటినుండి ప్రస్తుతం ఇప్పటి వరకు ఒక పార్టీ నుండి మరొక పార్టీ లోకి భారీగా చేరికలు జరిగాయి కొంతమంది చోట మోటా నాయకులను సైతం విడువకుండా నేరుగా అభ్యర్థులే ఫోన్లో మాట్లడుతూ ఓట్లు తమకి వేయాలని చెపుతున్నట్లు తెలిసింది. పార్టీ లు మారిన నాయకుల స్వలాభం కోసం ఒక పార్టీ నుండి మరొక పార్టీ కి వెళ్తున్నారని, వారిని నమ్మేపరిస్థితి లేదని పలువురు అనుకుంటున్నారు. ఈ క్రమంలో చూసి నట్లయితే ఓటర్లనాడి తెలుసుకోవడం కష్టంగానే ఈసారి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

సామాజిక వర్గాల నాయకులకు గాలం...

సామాజిక వర్గాల నాయకులను ఆర్థిక ప్రలోబలు ఆశచూపి తమ వైపుకు ఆకర్షించేందుకు ప్రయ త్నాలు ముమ్మరం చేస్తున్నట్లు పలువురు అనుకుం టున్నారు.

ప్రచారానికి కార్యకర్తల్లో అనాసక్తి ...

పార్టీ గెలుపు కోసం ప్రచారం చేసే కార్యకర్తలకు డబ్బుల పంపిణీ చేస్తున్నప్పటికీ కార్యకర్తలు వివిధ పార్టీల ప్రచారంకు వెల్లుతుండడం గమనార్హం. ఇదిలా ఉంటే నియోజకవర్గంలో ఓటుహక్కు లేని వారి చేత ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారని తద్వారా ప్రచారం చేసిన వారే తమ అభ్యర్థికి ఓటు వేయని పరిస్థితి నెలకొని ఉంది. ఈ లెక్క ప్రకారం ఓట్ల లెక్కింపు చేస్తేనే తూర్పు నియోజకవర్గంలో ఎవరు ఎవరికి ఓట్లు వేశారనేది తెలుస్తుంది.

ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు హోం ఓటింగ్

- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ.ప్రావీణ్య**

నవతెలంగాణ-వరంగల్



ఎన్నికల సంఘం మార్గదర్శనాల విధిగా పాటిస్తూ హెూమ్ ఓటింగ్ నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారిని కలెక్టర్ పీ ప్రావీణ్య పేర్కొన్నారు. శనివారం జిల్లాలోని వర్ధన్నపేట నియోజకవర్గం గోపాల్‌పూర్‌లోని సురేంద్రపురికాలనీ ఆకస్మి కంగా సందర్శించిన జరుగుతున్న హెూమ్ ఓటింగ్ ప్రక్రి యను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 80 ఏళ్ల పై బడిన వృద్ధులు, పీడబ్ల్యుడీ ఓటర్లు 12-డీ ప్రకారం ఎలక్షన్ కమిషన్ ఇంటి వద్ద నుండే ఓటు వేసే అవకాశం కల్పించిందని, ముందస్తు గా దరఖాస్తు చేసుకున్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించడం జరిగిందని, ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికా కుండా ఓటుహక్కు వినియోగించు కోనుటకు సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారని అన్నారు. ఈనెల 23 నుండి హెూమ్ వోటింగ్ నిర్వహిస్తున్నా మని, మూడు నియోజక వర్గాల్లో 667 మందికి పోస్టల్ బ్యాలెట్ మంజూరు చేయగా శుక్రవారం సాయంత్రం వరకు 488మంది ఓటర్లు ఇంటి వద్ద నే నుండి తమ ఓటు హక్కు వినియోగించు కొన్నారని, మిగి లిన వేయని వారి ఇంటికి రెండు సార్లు వెళ్లి చివరి రోజైన శనివారం ఓటు వెయిస్తున్నట్లు తెలిపారు. హోం వోటింగ్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మైక్రో అబ్జర్వర్ పోలింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్ పోలీ స్ కానిస్టేబుల్ సమక్షంలో లైవ్ విజయోగ్రఫీ తో జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధి .కారి మైక్రో అబ్జర్వర్ తదితరులు పాల్గొన్నారు.

మోసం చేసిన పార్టీలకు ఓట్లు వేయవద్దు : ఒడితెల ప్రణవ్‌బాబు



నవతెలంగాణ-కమలాపూర్

ప్రజలను మోసం చేసిన పార్టీలకు ప్రజలు ఓట్లు వేయకూడదని హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఒడితల ప్రణవ్ బాబు అన్నారు. శనివారం మండలంలోని రాములపల్లి గూడూర్, కమలాపూర్, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ పార్టీ అనేక హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. కేజీ టు పీజీ ఇంటికో ఉద్యోగం నిరుద్యోగ భతి వంటి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించిందని మండిపడ్డారు. బిజెపి బీఆర్ఎస్ పార్టీలు ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేసి ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తుందని ప్రజలు మాత్రం కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ, 500 కే గ్యాస్ సిలిండర్, ప్రతి మహిళకు 2500, ఇందిరమ్మ ఇల్లు, ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, రెండు లక్షల ఉద్యోగాలు వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. వంద రోజులలో ఆరు గ్యారంటీల పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. బిజెపి బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే అని అన్నారు. ప్రజలు బిఆర్ఎస్, బిజెపి పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చరణ్ పటేల్, దేశిని ఐలయ్య యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
10
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
ఆదివారం | నవంబర్ 26, 2023 | www.navatelangana.com

ఓటర్లకు అన్ని సౌకర్యాలు

కల్పించాలి: ఎన్నికల అధికారి రత్నాకర్ ఝా

నవతెలంగాణ-ఏటూరునాగారంఐటీడీఏ

ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఎన్నికల సాధారణ రాష్ట్ర పరిశీలకులు రత్నాకర్ ఝా అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. ఈనెల 30వ తేదీన అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను రత్నాకర్ ఝా పరిశీలించారు. ఒక్కో పోలింగ్ బూత్‌లో ఎంత మంది ఓటర్లు ఉన్నారని, గత ఎన్నికల కంటే పెరిగినవా లేదా తగ్గినవి ఆరా తీశారు. దివ్యాంగులు, వృద్ధులతో ఎన్ని ఓట్లు వేయించారని పీఎస్ 45 బీఎల్ఓ లలితను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యుత్, మరుగుదొడ్లు, మూత్రశాలలు, వద్దులు సులుభంగా పోలింగ్ కేంద్రానికి వెళ్లేందుకు ఉన్న ర్యాంపులు ఉండాలన్నారు. నీడనిచ్చే విధంగా, తాగునీటి వసతి కల్పించాలన్నారు. వైద్య సిబ్బంది అందుబాటులో పెట్టుకోవాలని ఆదేశించారు. ఇక్కడి నివాసం ఉండి చాలా దూరంలో ఉన్న కుటుంబాలు ఎన్ని ఉంటాయని తెలుసుకున్నారు. ఓటు హక్కును అందరు వినియోగించుకునేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు.

ఈకార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఓ వసంతరావు, తహశీల్దార్ సజన్, ఎంపీడీఓ కుమార్, ఎంఆర్ఐ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మంథని నియోజకవర్గం మహదేవ్‌పూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన పలువురు యువకులు శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు.ఈసందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలోచేరిన మల్లారపు మల్లేష్, మల్లారపు కిషన్ , మల్లారపు రమేష్, చింతల మధుకర్, జెక సంతోష్, జేక శివకుమార్, మామిడాల అరవింద్, బీసుల రాకేష్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

సొంత గూటికి చేరిన కరీం సిద్దిక్

మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన కరీం సిద్దిక్ బీఆర్ఎస్ పార్టీలో శనివారం చేరారు.మంథని లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పుట్ట మధన్న గెలుపే లక్ష్యంగా చేరికలు జరుగుతున్నట్లు సర్పంచ్ శ్రీపతి బాపు తెలిపారు. మహాదేవపూర్‌లో బీఆర్ఎస్ పార్టీకి తిరుగులేని పుట్ట మధన్న గెలుపు ఖాయమైందని ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్ అన్నారు. మైనార్టీ ముస్లిం లు అందరూ బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని, అందరి చూపు పుట్ట మధన్న వైపే, కాబోయే ఎమ్మెల్యే పుట్ట మధన్న నేనని మైనార్టీ విభాగం మండల అధ్యక్షులు సాజిద్ అలీ అన్నారు..ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ, ముస్లిం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

ఎమ్మెల్యే సీతక్కను భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట



గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో గీత కార్మికులకు బిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా ఒరిగింది ఏమీ లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గనపాక సుధాకర్ అన్నారు. శనివారం చల్వాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం పోశాల రాజకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా సుధాకర్ ప్రచారంలో పాల్గొని మాట్లా డారు. గీత కార్మికులకు బిఆర్ ఎస్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని రాష్ట్రములో గీత కార్మికులను పట్టించుకున్న పాపాన పోలే దన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వని గీత కార్మికుల న్యాయ మైన కోరికలు కాంగ్రెస్ పార్టీతో నే సాధ్యమని అన్నారు.గౌడన్నలు హస్తం గుర్తు కు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు .ములుగు నియోజకవర్గంలో సీతక్కను 50వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈకార్యక్రమంలో కందాల వెంకన్న, నరాల సమ్మిరెడ్డి, ముద్దసాని సాయిబాబా, పొట్లూరి మోహనరావు, అన్నపురం సదయ్య గౌడ్, ఆంజనేయులు గౌడ్, వత్సవాయి సారయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తోనే మహిళ సాధికారత

మహిళా సాధికారత కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు సునీత అన్నారు. శనివారం మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో సునీత పాల్గొని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.సీతక్క, చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి బొట్టు పెడుతూ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లా డుతూ సీతక్క, చేతి గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికీ బొట్టు పెడుతూ ప్రచారం నిర్వహిస్తూ, మహిళా సాధికారత కాంగ్రెస్ పార్టీతోనే సాధ్య మన్నారు. ఈకార్యక్రమంలో బద్దం మాధవి, జాడి జ్యోతి, రేగుల రజిత, రేగుల రమ, బెల్లి స్రవంతి, బెల్లి స్వరూప, తుక్కాని సుగుణ, పోరిక శాంత, భూక్యా భద్రమ్మ, గడెం వసంత, రేగుల మల్లమ్మ, బెల్లి మౌనిక, గాజుల శివకళ తదితరుల పాల్గొన్నారు.

సొంతగూటికి చేరిన ఎంపీటీసీ విజయారెడ్డి

నవతెలంగాణ-కాటారం

కాటారం మండలంలోని చింతగాని గ్రామ ఎంపీటీసీ ఉడుముల విజ యారెడ్డి బీజేపీ పార్టీ కి రాజీనామా చేసి శనివారం ఎమ్మెల్యే శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేము నూరిప్రభాకర్‌రెడ్డి, చింతకాని సర్ప ంచ్ బాబా, మాజీ ఎంపిటిసి కోసరి భాస్కర్, డిసిసి ఉపాధ్యక్షులు చీమల వెంకటస్వామి, గద్దె సమ్మిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, ఎంపీటీసీ జాడి మహేశ్వరి, ప్రచార కమిటీ కన్వీనర్ కో-కన్వీనర్లు కుంభం రమేష్ రెడ్డి, నాయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం: జెడ్పీటీసీ గొర్రె సాగర్





నవతెలంగాణ-చిట్యాల

బిఆర్ఎస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధికి చిరునామా అని గత ప్రభుత్వాలకు బిఆర్ఎస్ ప్రభుత్వానికి తేడాను ప్రజలు గమనించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జడ్పిటిసి గొర్రె సాగర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం మండలంలోని నైన్ పాక వివిధ గ్రామాల్లో ఇంటింటి ప్రచారాన్ని కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల్ని ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రభుత్వం వల్లే జిల్లా కేంద్రం అయిందని ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఇతర పార్టీలకు చెందిన నాయకుల్ని టిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు దొడ్డ శంకర్, వైస్ ఎంపీపీ నిమ్మగడ్డ రాంబాబు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఏడుకొండ గణపతి, గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అందరూ భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఉద్యమకారుల మద్దతు బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకే

మల్హర్‌రావు:

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం బిఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకు మద్దతు తెలిపారు. శనివారం మండల కేంద్రమైన తాడిచెర్లలో తెలంగాణ ఉద్యమ కారుడు,ఎడ్లపల్లి జిల్లా గ్రంథాలయం డైరెక్టర్ గుడిసె గట్టయ్య యాదవ్ ఆధ్వర్యంలో అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మంథని నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. పుట్ట మధుగెలుపుకోసం తమవంతుగా కృషి చూస్తామన్నారు.రాష్ట్రంలో కేసీఆర్, మంథనిలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ పోలోజు సత్య నారాయణ, గడ్డం సమ్మక్క, లచ్చయ్య కావటి సతీష్, పెండ్లం రాజేష్, రామన్న, వెంకటేష్, బాపు, గట్టయ్యలు పాల్గొన్నారు.

మంథనిలో బీసీ బిడ్డ పుట్టను గెలిపించాలి

మల్హర్‌రావు:

మంథని ఎమ్మెల్యేగా బిసి బిడ్డ బిఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బహుజన సేవ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు కె యాదవ్ కోరారు.శనివారం మండలంలోని ఎడ్లపల్లి,శభాష్ నగర్, రుద్రారం గ్రామాల్లో కేసీఆర్ మేనిపేస్టో పై విస్తతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడారు మంథని నియోజకవర్గంలో 27బ్రిడ్జిలు,వందల మంది పేద బిడ్డల పెళ్ళిళ్ళు,పేద విద్యార్థులకు అన్నం పెట్టిన చరిత్ర పుట్టదన్నారు.మంథని నియోజకవర్గంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలను రాజకీయంగా అణిచివేస్తున్న పెత్తందారుల పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు.దేశంలో 65శాతం ఉన్న బీసీలను అనేక ఏండ్లు పరిపాలన చేసిన పెత్తందారులు విద్యా ఉద్యోగ వ్యాపార, రాజకీయంగా బీసీలను అణిచివేశారన్నారు.నాలుగేండ్లలో నియోజకవర్గం ఎంతో అభివద్ధి చేసిన చరిత్ర పుట్టకు ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు విజ్జయ గిరి సమ్మయ్య,పగడాల నారాయణ,బత్తుల తిరుపతి,అక్కినవేని సుమన్, మందోట రాజబాబు, పిలమరి నరేష్, శ్రీరాముల ప్రశాంత్, తోట సత్యనారాయణ, రెగటి అశోక్, అప్పాల కొమురయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్ బాబును భారీ మెజార్టీతో గెలిపించాలి: ఎంపీపీ





నవతెలంగాణ-మల్హర్ రావు

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితేనే పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని, చేతి గుర్తుకు ఓటు వేసి తెలంగాణ కాంగ్రెస్ మేనిపేస్టో చైర్మన్, మంథని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును భారీ మెజార్టీతో గెలిపించాలని మండల ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్ ఓటర్లను కోరారు. శనివారం మండలంలోని మల్లారం, కొప్పురం పల్లి, రుద్రారం గ్రామాల్లో సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలని వివరిస్తూ విస్తృతంగా రాత్రి, పగలు అనే తేడాలేకుండా ప్రచారం నిర్వహించారు. ఈసం దర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి లబి స్తుందన్నారు. మంథనిని యోజకవర్గంలో విద్య, వైద్యంపై శ్రీధర్‌బాబు పెద్దపేట వేశారన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కేశారపు చెంద్రయ్య, ప్రభాకర్, భోగే మల్లయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతిరావు, సంగెం రమేష్, రాజు నాయక్, లింగన్నపేట శ్రీధర్,యూత్ అధ్యక్షుడు లింగన్నపేట రమేష్, రాజేశ్వర్ రావు పాల్గొన్నారు.

మహదేవపూర్:

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం మద్దులపల్లి, పలుగుల పూసుకుపల్లి, నాగపెల్లి, సం దపల్లి అన్నారం, కన్నేపల్లి, బీరాసాగర్, గ్రామలలో శని వారం రాత్రి వరకు ఓ్రపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో శ్రీను బాబు మాట్లాడుతూ . ప్రజల సంక్షేమ పార్టీ అంటే కాంగ్రెస్ పార్టీ కావున మీ ముందుకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను తీసుకొచ్చిందని, ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకి క్లుప్తంగా వివరించి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన కేవలం 100 రోజుల్లోనే ఆరోగ్యారెంటీ పథకాలను అమలులోకి తీసుకొచ్చి బడుగు, బలహీన సంపన్న వర్గాల ప్రజలకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈనెల 30వ తేదీన జరగనున్న ఎన్నికల్లో మన నాయకులు శ్రీధర్ బాబు చేతి గుర్తు మీద ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్:

మహదేవపూర్ మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ నాయకులు విస్తృతంగా నిర్వహించారు. ఎంపీటీసీ చల్లా రమ, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కుమ్మం పద్మా రెడ్డి ఆధ్వర్యంలో 6 గ్యారంటీల గురించి వివరిస్తూ గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు



కాంగ్రెస్‌లో కటకం అశోక్ మార్క్.. కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-మహదేవపూర్

శ్రీధర్ బాబు గెలుపు కోసం కటకం అశోక్ నిర్విరామంగా కృషిచేస్తున్నారు. ప్రజల్లో యువ నేతగా మంచి గుర్తింపు అశోక్ ఉంది. శనివారం ఎమ్మెల్యే శ్రీధర్ బాబు సమక్షంలో 40 మంది బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్‌బాబు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో ఓబీసీ మండల అధ్యక్షులు పూలు మండయ్య, సంతోష్ పోషమల్లు, తిరుపతితో పాటు గ్రామ నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బెగ్లూర్ గ్రామ ప్రజలు

మహదేవ్‌పూర్:

మహదేవపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో శనివారం బెగ్లూర్ ప్రజలు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈసందర్భంగా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలోనాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మాదిగలందరు సింగపురం ఇందిరకు అండగా ఉండాలి

నవతెలంగాణ-ధర్మసాగర్



మాదిగల రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి మాదిగ అందరూ సింగపురం ఇందిరకు అండగా ఉండాలని స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ దళిత నేతలు మంద ఆరోగ్యం, మాచర్ల రవీందర్, అనంతపురం కమలేష్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రములో పిఎసిఎస్ డైరెక్టర్ బొడ్డు లెనిన్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత నాయకులూ మంద ఆరోగ్యం, జోగు మొగిలి, మాచర్ల రవీందర్, బొడ్డు లెనిన్, అనంతపురం కమలేష్, అడ్వొకెట్ చిరంజీవిలు మాట్లాడుతూ మాదిగలను రాజకీయంగా అణగదొక్కేందుకు కుట్రలు జరిగాయని నియోజకవర్గంలోని మాదిగలందరు ఏకతాటి పైకి రావాల్సిన అవసరం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సింగపురం ఇందిరను గెలిపించుకునేందుకు మాదిగలందరు ఏకతాటిపైకి రావాలిని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైస ఏలీయా,గాజుల సదానందం, బొల్లెపాక రాజేష్,ఎర్ర సంపత్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు నాయకుల రాజీనామా

నవతెలంగాణ-వేలేరు

బీఆర్ఎస్‌లో రాజీనామాల పర్వం మొదలైంది. గత వారం రోజుల నుండి మండల సీనియర్ నాయకులు మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వేలేరు మాజీ ఎంపీటీసి కూరపాటి రమేష్, నిన్న మాజీ జెడ్పిటీసి కీర్తి వెంకటేశ్వర్లు ఇలా మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ కాంగ్రెస్ గూటికి తెలంగాణ ఉద్యమకారులు వెళుతున్నారు. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఎమ్మెల్యే అభ్యర్థి సింగపూర్ ఇందిర ఆధ్వర్యంలో ఉద్యమకారులు, ఉమ్మడి ధర్మసాగర్ మాజీ జెడ్పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కీర్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాట ఉద్యమ కాలం నుండి నేటి వరకు పార్టీ కొరకై పనిచేసి అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారులకు సమచిత స్థానం కల్పించడంలో బీఆర్ఎస్ పార్టీ విఫలమైం దన్నారు. తెలంగాణ ద్రోహులకు, ఎన్‌కౌంటర్ సాక్షికర్తలకు బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ టికెట్ ఇవ్వటం శోచనీయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమసమయంలో పనిచేసిన వారిని కాదని ఉద్యమద్రోహులకు కేసిఆర్ ఆధ్వర్యంలోని బీఆర్ఎస్ పెద్దపీట వేయడం తనను కలచి వేసిందని. మండల వ్యాప్తంగా బీఆర్ఎస్‌కి ఎదురుగాలి వీస్తుందని రాజకీయ విశ్లేషకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు.

అభివృద్ధికి పాటుపడే వారికి ఓటు వేయాలి

నవతెలంగాణ-కాజీపేట



తెలంగాణ రాష్ట్ర శాసన సభకు జరిగే ఎన్నికలలో కాజీపేట అభివృద్ధి కోసం పాటుపడే వారికి ఓటు వేయాలని తెలంగాణ విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తిరున హరి శేషు అన్నారు. టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు శంగారపు వినయ్‌చారి అధ్యక్షతన శనివారం కాజీపేట నందు జరిగిన సమావేశంలో డాక్టర్ శేషు మాట్లాడుతూ కాజీపేట బ్రిడ్జి విస్తరణ, ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కాలేజీల ఏర్పాటు కొరకు తాము చేసిన పోరాటాల ఫలితంగా బ్రిడ్జ్ విస్తరణ జరుగుతుందన్నారు. కాలేజీలో ఏర్పాటుకు అప్పటి విద్యాశాఖమంత్రి హామీ ఇచ్చినా ఇప్పటివరకు ఏర్పాటు కాలేదు, పిఓహెచ్ పరిశ్రమ తరలిపోకుండా కాజీపేట రైల్వే డివిజన్ కొరకు పోరాటం ఖాజీపేట ప్రజలు చూస్తూనే ఉన్నారని, శాసనసభ అభ్యర్థుల గెలుపు ఓటమిలో కాజీపేట ఓటర్ల కీలకమని, కాజీపేట సమస్యలను పరిష్కరించే వారిని ప్రజలు ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, శ్రీకాంత్, బన్నీ, యశ్వంత్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-కాజీపేట



విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంచుకొని విలువలతో కూడిన బాధ్యతలు అలవర్చుకోవాలని ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి అన్నారు. కాజీపేట మండలం మడికొండలో గల ఏకశిలా పబ్లిక్ స్కూల్ నందు స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్లు గౌరు సువిజా, తిరుపతి రెడ్డి ఆదేశాల మేరకు హెచ్ఎం కందికొండ బిక్షపతి, తౌటం దిలీప్‌కుమార్ సూచనలతో విద్యార్థులకు ఎన్నికల అవగాహన పెంచడానికి నాలుగు రోజులపాటు స్కూల్ కౌన్సిల్ ఎన్నికల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వ లక్షణాలు, సమాజం దేశం పట్ల సేవా గుణాలు పెంచుకోవడానికి పాఠశాలలో స్కూల్ కౌన్సిల్ ఎన్నికల నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థులు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాంసన్, మౌనిక విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి వడ్డెర సంఘం మద్దతు

నవతెలంగాణ-కాజీపేట

తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఇస్తుందని సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పల్లపు సమ్మయ్య అన్నారు. కాజీపేట మీడియా పాయింట్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే వడ్డెర్ల బతుకులు మారతాయని, ఉద్యమంలో వడ్డర్లు పాల్గొని సాధించిన రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ వడ్డెర్ల సమస్యలను పట్టించుకోలేదన్నారు. ఎమ్మెల్యేలకు మంత్రులకు సభల ద్వారా సమస్యలు వివరించినప్పటికీ స్పందించలేదని, కులవత్తులు అంతరించిపోతున్న వడ్డెరలు ఆర్థికంగా అభివద్ధి చెందలేదు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని ప్రకటించినందున తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతుందని ప్రతి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఐలయ్య, ప్రధాన కార్యదర్శి ప్రదీప్, కాజీపేట మండల అధ్యక్షులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే గీత కార్మికుల అభివృద్ధి

నవతెలంగాణ-భీమదేవరపల్లి

గీత కార్మికుల అభివద్ధి టిఆర్ఎస్ తోనే సాధ్యమని భీమదేవరపల్లి జెడ్పిటిసి వంగ రవీందర్ అన్నారు మండలంలోని ముల్కనూర్‌లో హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి గీత కార్మికుల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివద్ధి పనులు చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు గీత కార్మికులకు వైన్ షాపుల్లో 15 శాతం రిజర్వేషన్ 50 ఏళ్లకే పెన్షన్ తాటి చెట్లకు పన్ను రద్దు చేయడం నీరా కేఫ్ ఏర్పాటు వంటి పనులు బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిందన్నారు హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ గీత కార్మికుల అభివద్ధి కోసం నిరంతరం పనిచేశారని తెలిపారు సర్వాయి పాపన్న చరిత్రను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తే కెసిఆర్ ప్రభుత్వం గుర్తింపు తెచ్చింది అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గతంలో ఎంపీగా ఉన్న సమయంలో గీతా కార్మికులకు ఏమి చేయలేదని ఆరోపించారు ఎన్నికల్లో హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ ని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ శ్రీపతి రవీందర్ గౌడ్ భీమదేవరపల్లి గీత కార్మికుల సంఘం మండల అధ్యక్షులు తాళ్ల జయంతి గౌడ్ హుస్నాబాద్ నియోజకవర్గస్థాయి ఏడు మండలాల గీత కార్మిక సంఘాల అధ్యక్ష కార్యదర్శులు కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

నవతెలంగాణ-వేలేరు

వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామంలో సర్పంచ్ రాజిరెడ్డి , గ్రామ శాఖ అధ్యక్షుడు నార్లగిరి ప్రవీణ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో కడియం శ్రీహరికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివద్ధి చెందుతాయని మూడోసారి ముచ్చటగా తెలంగాణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని దానికి గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు . గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ముఖ్య నాయకులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ఆరూరి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ఈ నెల 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో వర్ధన్నపేట బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త కషి చేయాలని శనివారం మండలంలోని చెరువు కొమ్ము తండాలో స్థానిక నాయకులు గడప గడపకు వెళ్లి బీఆర్ఎస్ సంక్షేమ పథకాల అమలు పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వివరించారు. ప్రతీ ఒక్క ఓటరును కలిసి లక్ష మెజార్టీ తో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేశీరాం, 100ఓట్ల బూత్ ఇన్చార్జిలు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.అలాగే మండలంలోని చింత నెక్కొండలోని దళితకాలనీలో రైతుబంధు కమిటీ మండల కో-ఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్,నాయకులు జంగిలి ఆధ్వర్యం లో ఇంటింటికీ వెళ్లి జోరుగా ప్రచారం నిర్వహించారు.

అలాగే భట్టుతండా -2లో సర్పంచ్ అమ్మి నాయక్,ఉప సర్పంచ్ సరోజ,గ్రామ పార్టీ అధ్యక్షుడు అసావత్ రవి ఆధ్వర్యం లో ప్రచారం చేశారు. మండలం లోని పర్వత గిరి లో సర్పంచ్ చింత పట్ల మాలతి, కొంకపాకలో గ్రామ పార్టీ అధ్యక్షుడు వివేక్, డా.రాజ శేఖర్,బాబు ల ఆధ్వర్యం లో గడప గడపకు వెళ్లి జోరుగా ప్రచారం సాగించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గౌడ కులస్తులకు అండగా ఉంటా : చీఫ్‌విప్ దాస్యం

- రాబోయే కాలంలో గౌడ కులస్తులకు సముచిత న్యాయం కల్పిస్తా
- గౌడ బంధువుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం



నవతెలంగాణ-హన్మకొండ

గౌడ కులస్తులకు అన్ని రంగాల్లో అండగా ఉంటానని మళ్లీగెలిస్తే జిల్లాలో రాజకీయంగా గౌడ కులస్తులకు సముచిత న్యాయం కల్పిస్తానని బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ హామీ ఇచ్చారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ గౌడసంఘం ఆధ్వర్యంలో గౌడ బంధువుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌడ సంఘం రాష్ట్ర కన్వీనర్ గట్టురమేష్‌గౌడ్ సభ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ , వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాకముందు, తెలంగాణ వచ్చిన తర్వాత గౌడల పరిస్థితి ఎలా ఉందో అందరికీ తెలుసన్నారు. గౌడకులస్తులందరూ ఏకగ్రీవంగా తీర్మానంచేసి మద్దతు తెలపడం సంతోషకరంగా ఉందన్నారు. మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటానని మీరు ఓటు వేసి గెలిపిస్తే ఐదేళ్లు మీకు సేవకునిగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్, గౌడ సంఘం, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శ్రీపతి గోపిగౌడ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జనగాం వెంకటేశ్వర్లు గౌడ్, ఉమ్మడి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గొడిశాల సూరజ్ గౌడ్,ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షుడు విద్యాసాగర్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు వడ్లకొండ. వేణుగోపాల్ గౌడ్, గోపా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు చిర్ర రాజు గౌడ్, లీగల్ అడ్వైజర్ ముసి గుంపుల అంజయ్య గౌడ్, గోపా కోశాధికారి చిర్ర ఉపేందర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ కోలవినోద, మహిళా నాయకుడు ఏరుకొండ హైమావతి, జనగాం జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు చిర్రా వెంకటస్వామి గౌడ్, టివి.రాజుగౌడ్, యూత్ అధ్యక్షుడు పల్లె రాజు గౌడ్, శీలం కరుణ గౌడ్, మాచర్ల సాంబయ్య రమేష్ గౌడ్, పచ్చిమట్ల సుధాకర్ గౌడ్, రవిగౌడ్‌లు పాల్గొన్నారు.

న్యూ శాయంపేటను అభివృద్ధి చేస్తా.. ఆశీర్వదించండి

గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్ న్యూ శాయంపేటను అన్ని రంగాల్లో అభివద్ధి చేస్తానని భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని బి ఆర్ యస్ పార్టీ అభ్యర్థి ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్ విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు మాజీ కార్పొరేటర్లు శివశంకర్



మోహన్ రావు ల ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ 31 డివిజన్ న్యూసాయంపేట పరిధిలో టిఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ భాస్కర్ మద్దతుగా జోరుగా టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దాస్యం మాట్లాడుతూ నాకు జన్మించిన గడ్డ వడ్డెపల్లి అయితే రాజకీయ పునర్జన్మ ఇచ్చింది న్యూ శాయంపేట డివిజన్ ప్రజలే అని అన్నారు. నాడు మా అన్న ప్రణయ్ భాస్కర్ ని నేడు నన్ను మీ బిడ్డగా ఆదరించి ఆశీర్వదిస్తున్న శాయంపేట ప్రజలందరికీ పేరుపేరునా శిరస్సు వంచి కతజ్ఞతాభివందనాలు అని అన్నారు. మీ ఇంట్లో ఏ కార్యక్రమం అయినా మీ కుటుంబ సభ్యునివలె పాల్గొంటున్నానని తెలంగాణ రాక ముందు శాయంపేట ఎట్లా ఉండేది ఇప్పుడు ఎట్లా అయింది అని మీరే గమనించాలని కోరారు. ప్రపంచాన్ని కుదిపేసిన కరోనా సమయంలో అదేవిధంగా ప్రకతి వైపరీత్యాల వల్ల వరదలు వచ్చిన సమయంలో మీ మధ్యలో ఉండి మీ కుటుంబ సభ్యునిగా ఉండి మీకు ఎలాంటి హానీ జరగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకున్నానని అన్నారు. ఆటో కార్మికులను అన్ని విధాలుగా ఆదుకున్నానని ఎన్నికల సమయంలో ఎవరెవరో వస్తున్నారని వారి మాయ మాటలు చెప్పి మనల్ని మభ్యపెట్టె ప్రయత్నం చేస్తున్నారని వాళ్ళను మన వాడల్లో తిరగనియ్యకుండా చూడాలని అన్నారు. నా ప్రత్యర్థి రాజేందర్ రెడ్డి తుపాకులతో ఉద్యమకారులను బెదిరించారని నేను ఉద్యమకారులను కడుపులో పెట్టుకొని కాపాడుకున్నానని అన్నారు. మా మహిళా మణులకు ఆర్థిక భారం అవుతున్న వంట గ్యాస్ ధరలను నియంత్రించడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందజేయనున్నారని 30 తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపించి మళ్ళీ మీకు సేవా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ జోరిక రమేష్ ,డివిజన్ అధ్యక్షులు అలకుంట వెంకన్న, శ్రీ రాజరాజేశ్వరి ఆటో యూనియన్ అధ్యక్షులు వేల్పుల సాంబమూర్తి, డివిజన్ మాజీ అధ్యక్షులు వేల్పుల వేణుగోపాల్, డివిజన్ సీనియర్ నాయకులుదేవులపల్లి జానకి రాములు, డాక్టర్ సదానందం కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతి పౌరుడు ఓటుహక్కు వినియోగించుకోవాలి

టీజీవో కో-ఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్ రావు

నవతెలంగాణ-సుబేదారి

సాధారణ ఎలక్షన్‌లో ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించు కోవాలని ఉమ్మడి వరంగల్ టీజీవో కో-ఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్ రావు అన్నారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కార్యవర్గ సమావేశం శనివారం టిజిఓ భవన్ లో ఏర్పాటు నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ శాసన సభ ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకొనే విధంగా అధికారులందరూ కషిచేయాలని అదేవిధంగా ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులందరూ తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని విధిగా ఉపయోగించుకోవాలని తీర్మానించారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు నిబంధనల ప్రకారము చట్టబంధంగా తమ విధులను నిర్వహిస్తున్నందున ప్రజలు ,రాజకీయ పార్టీ నాయకులు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని విజ్ఞప్తి చేసారు. భారత ఎన్నికల సంఘం మొదటిసారిగా 80 సంవత్సరాలు దాటిన వయో వద్దులకు ,దివ్యాంగులకు ఇంటివద్దనే ఓటు హక్కు వినియోగించుకొనే సదుపాయాన్ని కల్పించినందున ఈ ప్రక్రియను కూడా అధికారులు పారదర్శకంగా నిర్వహిస్తున్నారని తెలియజేసారు. ఎన్నికల విధులలో ఉన్న సిబ్బంది అందరికి తగిన రక్షణ ,తగు వసతులను కల్పించాలని ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో గెజిటెడ్ అధికారుల సమస్యలపై చర్చించారు.

కార్యవర్గ సభ్యుల ఎన్నిక ...

మెంబర్ షిప్, డైరీ తయారీ, ఆరు జిల్లాలలో టీ.జీ.ఓ. భవనాల నిర్మాణం, ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను కార్యవర్గ సభ్యుల నుండి తెలుసుకుని వాటిని పరిష్కరించే మార్గాల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో రానున్న శాసనసభ ఎన్నికలలో ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎలక్షన్ డ్యూటీలో ఉన్న అధికారులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు ఓటు వేసే విధంగా గెజిటెడ్ అధికారులు ప్రయత్నించాలి. పెండింగ్



లో ఉన్న డిఎలను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలన్నారు. సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలన్నారు.

ఎన్నికలలో పనిచేస్తున్న అధికారులందరికీ రక్షణ కల్పించి తగు వసతులను ఏర్పాటు చేయాలని, జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులకు వాహన సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రాలలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ భవన నిర్మాణాలకు స్థలం కేటాయించి నిధులను మంజూరి చేయాలని, గెజిటెడ్ అధికారులకు ఇళ్ల స్థలాలను అన్ని జిల్లా కేంద్రాలలో కేటాయించాలని పలు తీర్మానించి ఆమోదించామని జగన్మోహన్ రావు తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ డైరెక్టర్ గా పదోన్నతి పొందిన టీజీవో వరంగల్ జిల్లా అధ్యక్షులు డి. మురళీధర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు.

ఈ సమావేశానికి టీజీవో అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు దాసరి మురళీధర్ రెడ్డి, హనుమకొండ కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, వరంగల్ జిల్లా కార్యదర్శి ఫణి కుమార్, కోశాధికారి ఈగ వెంకటేశ్వర్లు, నాగనారాయణ, సెంట్రల్ అసోసియేషన్ కార్యదర్శి కిరణ్ కుమార్ గౌడ్, కోలా రాజేష్ కుమార్, హనుమకొండ ఉపాధ్యక్షులు సురేష్ కుమార్, అన్వర్ హుస్సేన్, వెంకటేశ్వర్ రావు, మాధవరెడ్డి, రాజేష్ కుమార్, రఘుపతి రెడ్డి, డా. మహేష్, రవీంద్ర, సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలపై అవగాహన కల్పించేందుకే మాక్ పోలింగ్

ఏకశిల విద్యాసంస్థల అధిపతి గౌరు తిరుపతిరెడ్డి

ఏకశిల హైస్కూల్‌లో మాక్ ఎలక్షన్స్ ఎన్నికలు

నవతెలంగాణ-వర్ధన్నపేట

విద్యార్థులకు ఎన్నికల నిర్వహణపై అవగాహన కలిగించేందుకు దేశంలో సాధారణ ఎన్నికలు జరిగే విధంగా పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని ఏకశిలా విద్యాసంస్థల అధిపతి గౌరవ తిరుపతిరెడ్డి తెలిపారు. శనివారం ఖమ్మం హైవేలోని ఏకశిల సీబీఎస్ఈ, స్టేట్ స్కూల్‌లో మాక్ ఎన్నికలు (మాక్ఎలక్షన్స్) ఘనంగా జరిగాయి. విద్యార్థి లోకానికి ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగే ఎన్నికలు , నమూనా బ్యాలెట్ గురించి క్షున్నంగా తెలియజేయుటకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి హాజరై మాట్లాడుతూ భవిష్యత్తులో జరిగే అంశాలను ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రయోగాత్మకంగా పరిచయం చేస్తున్నందుకు పాఠశాల ముఖ్య ఇన్ చార్జీలను, సిబ్బందిని కొనియాడారు. చిన్న వయసులో ఇలాంటి విషయాలపై విద్యార్థులకు అవగాహన కలిగించటం వలన క్రమశిక్షణ, బాధ్యత, పౌర విధులు సక్రమంగా నిర్వహించే యువతగా ఎదిగి, దేశానికి సేవ చేస్తారన్నారు. ఉత్తమ నాయకుణ్ణి ఎన్నుకునే విధి విధానాలు తెలుసుకుంటారన్నారు. సోషల్ డిపార్ట్ మెంట్ పోలింగ్ జరుగుతున్న చోట వేసిన స్వస్తిక్, ఎలక్షన్ కమీషన్ సింబల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సుమారు 2వేల మంది ఓటర్లు పాల్గొని, పోటీ చేసిన ఐదు పార్టీలు జనం పార్టీ నుండి మానిటర్ గుర్తుతో పి. వంశీ, మన పార్టీ నుండి



ట్రోఫీ గుర్తుతో పి.సరయూ, ప్రజా పార్టీ నుండి మైక్రోస్కోప్ గుర్తుతో బి. నందు, పబ్లిక్ పార్టీ నుండి పుస్తకం గుర్తుతో జె. శ్లోకా శరణ్, సమాజ్ పార్టీ నుండి బంతి గుర్తుతో కె. సంపత్ లలో వారికి నచ్చిన నాయకులకు బారులు తీరి వారి వారి ఓటు హక్కుని వినియోగించుకున్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్మిన్ ఇన్‌చార్జ్ ఎండి. బాబా, వైస్ ప్రిన్సిపాల్ కూనూరు రవికిరణ్, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, పోలింగ్ ఆఫీసర్స్, హెల్పర్స్, విద్యార్థి ఓటర్లు, వేషధారణలో ఉన్న రైతులు, రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు, కలెక్టర్, డాక్టర్లు, అడ్వకేట్లు, పోలిస్, మున్సిపల్ కార్మికులు, పైలట్స్, ఇంజనీర్లు, పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

కడియం గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి : ఎన్నారై చాడ సుజన్‌రెడ్డి

నవతెలంగాణ-ధర్మసాగర్



కడియం గెలుపేలక్ష్యంగా ముందుకు సాగాలని ఎన్నారై చాడ సూజన్ రెడ్డి పిలుపునిచ్చా రు. శనివారం మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయం నుండి మండలంలోని అన్ని ప్రధాన రహదారుల వెంట దాదాపు 500 బైక్ ర్యాలీని ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగానే ఆయన మాట్లాడుతూ కడియం శ్రీహరి గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త తెలంగాణ ప్రభుత్వం చేసినటువంటి పనులను, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటింటికి చేరవేయాలి 35 ఏళ్ల రాజకీయ అనుభవం గల నాయకులు కడియం శ్రీహరిని గెలిపించుకునే బాధ్యత ప్రతిఒక్కరిదని అన్నారు. రాజకీయ అనుభవం లేని కాంగ్రెస్ నాయకులను గెలిపించడం నియోజకవర్గం అభివద్ధికి నోచుకోలేమని అన్నారు. కాంగ్రెస్ మాయమాటలకు మోసపోయి ఓటు వేస్తే తెలంగాణకు మళ్లీ కష్టాలు మొదలవుతాయని,ప్రజలు ముఖ్యంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని ఈసందర్భంగా గుర్తు చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలు నమ్మి ఓటేస్తే పదేళ్ళు వెనక్కి పోతామని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని సాధించాలంటే కడియం శ్రీహరి కారు గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీని అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రబెల్లి శరత్, ఉప సర్పంచ్ బొడ్డు అరుణ రవీందర్, ఎంపీటీసీలు ఆర్. రాజు యాదవ్, బొడ్డు శోభ సోమయ్య, కొలిపాక వనమాల సారయ్య, నాయకులు చాడ వెంకట్ రెడ్డి, బొడ్డు కుమార్, బొడ్డు ప్రభుదాస్, చాడ కుమార్, కొలిపాక రమేష్, బొడ్డు సురేష్, బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీ పథకాలే ప్రజలకు వారెంటీలు

నవతెలంగాణ-పర్వతగిరి

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పొందుపరిచిన ఆరు గ్యారెంటీ పథకాలే పేద ప్రజలకు పూర్తి వారెంటీలు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మండలం లోని ఏ బి తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఉట్టితండా,బోటికాడి తండాల్లో ఇంటింటి ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే పేద ప్రజల సంక్షేమం కోసం ఇచ్చిన మాట ప్రకారం పూర్తి హామీ లు నిలబెట్టుకుంటుందని ప్రజలు గమనించాలని మార్పు కోసం కాంగ్రెస్ పార్టీకి ప్రతీ ఒక్కరూ ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే మండలంలోని దౌలత్‌నగర్‌లో గల బాజీతండాలో గడ్డల దూడయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కే ఆర్ నాగరాజును అధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చింత నెక్కొండ, ఏనుగల్, తూర్పు తండాలో స్థానిక నాయకుల ఆధ్వర్యం లో ప్రచారం చేశారు.

చల్లాకు మద్దతుగా వెలమల ఏకగ్రీవ తీర్మానం

నవతెలంగాణ-సంగెం

తమ పూర్తి మద్దతు బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి తెలుపుతూ మండలంలోని కాపులకనపర్తి గ్రామానికి చెందిన వెలుమ కులానికి చెందిన 50 కుటుంబాలు ఏకగ్రీవంగా తీర్మానం చేసిన పత్రాన్ని చల్లా ధర్మారెడ్డికి అందచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దుగ్యాల గోపాలరావు, కార్యదర్శి పొలాల గోపాలరావు, సభ్యులు దుగ్యాల దేవేందర్ రావు, తక్కల్లపెల్లి వెంకటేశ్వర రావు, లింగారావు, పోలం రాజేశ్వరరావు, ధర్మారావు, జనార్ధన్ రావు, రామారావు, ప్రసాద రావు, రాజు, కమలాకరరావు, ప్రభాకర్ రావు, ఉడుతపల్లి రవీందర్ రావు, కాంతారావు, అన్నమ్నేని ప్రతాప్ రావు, అజయ్, రాము, శివ, ప్రశాంత్, సంతోష్, అక్షయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను ఓడించేందుకు ఆ పార్టీ కార్యకర్తలే సిద్ధం...

కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలను ఆ పార్టీ నాయకులే నమ్మే స్థితిలో లేరని,వారే ఆ పార్టీని ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని పరకాల బి ఆర్ ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.శనివారం పల్లారుగూడ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేస్తూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కక్కెర్ల కుమారస్వామి,మాజీ ఎంపీపీ కక్కెర్ల సదానందం,గ్రామ పార్టీ అధ్యక్షుడు మహిముద్దీన్,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-గీసుకొండ

మండలంలోని మొగిలిచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువకులు విజయ్, రంజి, ప్రవీణ్, నవీన్, హరి, ప్రసాద్,అజయ్,చరణ్,దేవేందర్, మదన్,సంపత్ తదితరులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామాలు చేసి ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు,వారికి ఆయన పార్టీ కన్వర్తి వాటిలోకి ఆహ్వానించారు, కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

దామెర : మండలంలోని ఒగ్లాపూర్ దామెర లాదెళ్ల ఊరు గొండ వెంకటాపూర్ మొదలైన అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని చల్ల ధర్మారెడ్డిని లక్ష కోట్ల మెజారిటీతో గెలిపించుకోవాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారం కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గండు రామకష్ణ, వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, కేతిపల్లి శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీ పోలం కపాకర్ రెడ్డి, కిన్నెర రమేష్, సతీష్, అఖిల్ భాష, దామిరుప్పుల శంకర్, సదానందం తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


బాల కార్మికుల నిర్మూలనకు కృషి చేయాలి

నవతెలంగాణ-శాయంపేట

బాల కార్మిక నిర్మూలన కొరకై ప్రతి ఒక్కరు కషి చేయాలని ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం అసోసియేట్ పియు మేనేజర్ అక్కల రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో శనివారం ప్రిన్సిపాల్ మోతే రాజ్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రమేష్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం పియు మేనేజర్ ప్రియంక రెడ్డి, క్షేత్ర సిబ్బంది పస్నటి రాంబాబు, ఎస్కే గౌస్, సునీల్, బైకని ప్రశాంత్, పోరండ్ల భానుమతి కుక్కల కల్పన పాఠశాల ఉపాధ్యాయ బందం చరణ్, రాజ్ కుమార్ శ్రీలత తదితరులు పాల్గొన్నరు.

తాటి చెట్టుపై నుండి పడి గీత కార్మికుడు మృతి

నవతెలంగాణ-కమలాపూర్



ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి జారిపడి గీత కార్మికుడు మృతి చెందినట్లు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం తాటిచెట్టుపై నుంచి పడి చీకట్ల బుచ్చయ్య గౌడ్ అనే గీత కార్మికుడు మృతి చెందారు. తాటి చెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా ప్రమాదవశాత్తు మోకు జారడంతో కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. వృత్తి పనిలో భాగంగా తాళ్లకు వెళ్ళిన బుచ్చయ్య టైం దాటిన ఇంటికి రాకపోవడంతో రోజు ఆయన ఎక్కే తాటి చెట్టు వద్దకు వెళ్ళి చూడగా చెట్టు కిందపడి మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
12
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
ఆదివారం | నవంబర్ 26, 2023 | www.navatelangana.com

విద్యార్థులకు అడవిపై అవగాహన అవసరం

నవతెలంగాణ-తాడ్వాయి



విద్యార్థి దశ నుంచే మొక్కలను పెంచడం, పెంచిన మొక్కలను కాపాడడం, అడవులను సంరక్షించడం అని విషయాలపై అవగాహన అవసరమని తాడ్వాయి వన్యప్రాణి విభాగం అటవీ శాఖ అధికారి చౌకత్ అలీ అన్నారు. శనివారం శ్లోక ద వరల్డ్‌రఫ్ హైదరాబాద్ పాఠశాల విద్యార్థుల తోటి ములుగు జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ ఆదేశాల మేరకు వనదర్శిని ప్రోగ్రాం ద్వారా అడవిలో విహారయాత్ర కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినీలు అందరికీ అటవీ యొక్క ప్రయోజనాలు, పర్యావరణం పరిరక్షణ, అడవులు తరుగుదల వలన కలిగే నష్టాలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ చౌకత్ అలీ మాట్లాడుతూ అడవుల వలన వర్షపాతం ఎలా ఉంటుందో వివరించారు. విద్యార్థులకు వివిధ మొక్కలను చూపించి అవగాహన కల్పించారు. ఏటూరు నాగారం వన్యప్రాణుల అభయారణ్యం పై ఓ డాక్యుమెంటరీని కూడా ప్రదర్శించారు. వన్యప్రాణులకు అటవీశాఖ అధికారులు కల్పిస్తున్న సౌకర్యాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్, బీట్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు ఉమారాణి, రమాదేవి 8 మంది ఉపాధ్యాయులు, 40 మంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ములుగు నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థికి మావోయిస్టుల మద్దతు లేదు

నవతెలంగాణ- ములుగు

ములుగు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి మావోయిస్టు పార్టీ మద్దతు ఇస్తున్నారని బిఆర్ఎస్ లీడర్లు, మాజీ మావోయిస్టులు చేస్తున్న ప్రచారం బూటకం, పచ్చి అబద్ధం ప్రజలు ఎవరు నమ్మవద్దని జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్ 2, పెద్దపల్లి ఏరియా డివిజన్ కమిటీ కార్యదర్శి వెంకటేష్ తెలిపారు. శనివారం వెంకటేష్ పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. ఈ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి సపోర్ట్ చేస్తున్నారని ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారనీ వారు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు ఎవరు నమ్మవద్దని, మేము ఏ అభ్యర్థికి ఏ పార్టీకి సపోర్ట్ చెయడం లేదని మేము ఈ బూటకపు ఎన్నికలను బహిష్కరించండి అనే పిలుపు పత్రికలకు, ఎలక్ట్రానిక్ మీడియాకు విడుదల చేసిన విషయం తెలిసిందే, బూర్జువ పార్టీలు, వ్యక్తులు ప్రజలను మోసం చేయడానికి పై కమిటీతో మాట్లాడుకున్నామని మా పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఆ ప్రచారాన్ని ప్రజలు ఎవరు నమ్మవద్దని,మా పార్టీ పేరు చెప్పుకుంటూ మాపై తప్పుడు ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ లీడర్లు, మాజీ మావోయిస్టులు, వ్యక్తులు ఎవరు చెప్పినా ప్రజల్లో బహిర్గత పరుస్తామని హెచ్చరిస్తున్నామని వెంకటేష్ తెలిపారు.

కార్మికుల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం: బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర

నవతెలంగాణ-గణపురం



జెన్కో ఉద్యోగులు, కార్మికుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో చేసిందని మరోసారి ప్రభుత్వాన్ని గెలిపించుకునేందుకు ఉద్యోగులు కార్మికులు ఈనెల 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తనను గెలిపిస్తే మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ గెలుస్తాడని, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం గేటు సమావేశంలో రమణారెడ్డి మాట్లాడుతూ విజ్ఞులైన ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు పార్టీలకతీతంగా సహకరించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ప్రజా సమస్యలపై నిరంతరం శ్రమించే వ్యక్తులే జర్నలిస్టులు



నవతెలంగాణ-ములుగు

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం శ్రమించే వ్యక్తులే మా జర్నలిస్టులని టీ డబ్ల్యూజెఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు పిట్టల మధుసూదన్ అన్నారు. వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని సర్వే నెంబర్ 14 లోని ప్రభుత్వ భూమిలో వెంకటాపూర్ జర్నలిస్టులు రేకుల షెడ్లు వేసుకుని గత కొద్ది రోజులుగా శాంతియుత దీక్ష చేపడుతున్న విషయం తెలిసిందే. కాగా, శనివారం పిట్టల మధుసూదన్ పాలంపేట గ్రామానికి చేరుకొని వెంకటాపూర్ జర్నలిస్టులకు మద్దతు ప్రకటించారు .ఈ సందర్భంగా పిట్టల మధుసూదన్ మాట్లాడారు.. గత కొన్నేళ్లుగా జర్నలిస్టులు ఇంటి స్థలాల కోసం మరియు ఇండ్ల నిర్మాణం కోసం అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నప్పటికీ పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ గ్రామ స్థాయిలో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులో కి తీసుకువచ్చే జర్నలిస్టులను చిన్నచూపు చూడడం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇల్లు మంజూరు చేయాలని పలుమార్లు మొరపెట్టుకున్నప్పటికీ ఎవరు పట్టించుకోకపోవడంతోనే వెంకటాపూర్ జర్నలిస్టులు పాలంపేటలో గుడిసెలు వేసుకోవాల్సి వచ్చిందని తెలిపారు.పాలంపేట్ లోని ప్రభుత్వ భూమిలో జర్నలిస్టులు గుడిసెలు వేసుకొని వారం రోజులు కావస్తున్నా ఇప్పటికి అధికారులు వారి వద్దకు వెళ్లి ఎలాంటి హామీ ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బేతి సతీష్ , ఒద్దుల మురళి, రాంగిశెట్టి రాజేందర్, పిల్లలమర్రి శివ, దండేపల్లి సారంగం, మామిడ్ల సంపత్, తీగల యుగేందర్,మునిగల రాజు, మామిడిశెట్టి కోటి, అలుగొండ రమేష్, ఎం డి రఫీ, ఎనగంధుల శంకర్, గట్టు ప్రశాంత్, దేశిని మహేందర్, బానోత్ యోగి, వినీల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రం విధ్వంసానికి గురైంది.. ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్కకు పూర్తి మద్దతు..



తెలంగాణ పొలిటికల్ జేఏసీ కన్వీనర్, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోదండరామ్

నవతెలంగాణ-ములుగు

తెలంగాణ రాష్ట్రం విధ్వంసానికి గురైందని, ఈ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్కకు మా పూర్తి మద్దతు తెలుపుతున్నామని తెలంగాణ పొలిటికల్ జేఏసీ కన్వీనర్, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోదండరామ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్లో నిరుద్యోగుల సమస్యలపై పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కత్తెరపల్లి భాస్కర్ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ పొలిటికల్ జేఏసీ కన్వీనర్, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోదండరామ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రం విధ్వంసానికి గురైందని ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన విధ్వాంసానికి మించి వంద రెట్లు విధ్వంసం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతమైన ములుగు నియోజకవర్గంలో వ్యవసాయ రంగాన్ని, విద్య, వైద్య రంగాలను అభివృద్ధి చేసి ప్రజలకు సేవ చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అన్నారు. పేరుకే జిల్లాను ప్రకటించింది కానీ దానికి కావాల్సిన వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహించడమే కాకుండా అభివృద్ధిలో వివక్షత చూపిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే సీతక్క ప్రతిపక్ష పార్టీకి చెందడం, కె సి ఆర్ ప్రలోభాలకు లొంగకుండా, గెలిచిన పార్టీని మోసం చేయకుండా నియోజకవర్గ ప్రజల పక్షాన ధైర్యంగా సీతక్క నిలబడిందని అన్నారు. అలాంటి బలమైన ఆదివాసీ నాయకురాలును ఓడించాలనే కుట్రతో ప్రాంతేతర ఆధిపత్య వర్గాల నాయకులను డబ్బు సంచులతో దించి అనైతిక రాజకీయాలు చేస్తున్న బి ఆర్ ఎస్ ను ఓడించాలని పిలుపునిచ్చారు. గత 10 ఎండ్లలో దోపిడీ పాలన చేసిన బి ఆర్ ఎస్ ను ఓడించాలని రాష్ట్రం మొత్తం ముక్త కంఠంతో నినదిస్తుంటే రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్ అని ప్రజలు, అన్ని సర్వేలు చెపుతుంటే ములుగు లో మాత్రం బి ఆర్ ఎస్ గెలుస్తుందని చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఈ ప్రాంత ప్రజలు నమ్మకూడదని అన్నారు. నియోజవర్గంలోని ప్రజలు, నిరుద్యోగులు, ఉద్యమకారులు, విద్యార్థి యువత, రైతులు, మహిళలు, ప్రజా సంఘాల వారు పార్టీలకతీతంగా సీతక్కను గెలిపించి భవిషత్ లో నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ విద్యా వంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కూరపాటి వెంకట నారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ యూత్ జిల్లా అధ్యక్షులు భానోత్ రవిచంద్ర, ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ రవళి రెడ్డి, తెలంగాణ విద్యా వంతుల వేదిక నాయకులు అంబటి నాగేశ్వర్ రావు, సోమ రామ్మూర్తి, రాజేంద్ర ప్రసాద్, సిపిఐ నాయకులు జంపాల రవీందర్,తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు చింత కృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అహ్మద్ పాషా, ప్రజా సంఘాల జేఏసీ నాయకులు ముంజాల బిక్షపతి గౌడ్ , టీజేఎస్ ఉద్యమ వేదిక నాయకులు సాయిని నరేందర్, కాంగ్రెస్ పార్టీ ములుగు మండల అధ్యక్షులు చాంద్ పాషా, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, తెలంగాణ విద్యా వంతుల వేదిక బైరీ నరేష్, కాంగ్రెస్ నాయకులు ఇంద్రాసేనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ దుష్ట పాలన అంతానికి నడుం బిగించాలి

తెలంగాణ ఉద్యమకారుల వేదిక పిలుపు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అన్నింటిని భరించి తెగించి సాధించి తెచ్చుకున్న తెలంగాణను కెసిఆర్ కుటుంబం దుష్టపాలన చేస్తూ దోపిడీ చేసిందని ఆ పార్టీని నామరూపాలు లేకుండా అంతమందించాలని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామ్మూర్తి చింత కింది కుమారస్వామి రాష్ట్ర నాయకులు సాయి నరేందర్‌లు పిలుపునిచ్చారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణను అపహాస్యం చేసిన కె సి ఆర్ ను ఓడించి తెలంగాణను రక్షించుకోవాలన్నారు. రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతమైన ములుగు నియోజకవర్గంలో వ్యవసాయ రంగాన్ని, విద్య వైద్య రంగాలను అభివృద్ధి చేసి ప్రజలకు సేవ చేయడంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అన్నారు. పేరుకే జిల్లాను ప్రకటించింది కానీ దానికి కావాల్సిన వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహించడమే కాకుండా అభివృద్ధిలో వివక్షత చూపిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే సీతక్క ప్రతిపక్ష పార్టీకి చెందడం, కె సి ఆర్ ప్రలోభాలకు లొంగకుండా, గెలిచిన పార్టీని మోసం చేయకుండా నియోజకవర్గ ప్రజల పక్షాన ధైర్యంగా సీతక్క నిలబడిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ న్యాయవాదుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాల సుధాకర్, పటేల్ వనజక్క, టీజేఎస్ భూపాలపల్లి అధ్యక్షుడు రత్నం కిరణ్, న్యాయవాదులు సత్యనారాయణ, సుందర్రావు చాపర్తి కుమార్ గాడ్గే, దిడ్డి ధనలక్ష్మి ,సద్గుణ, సాంబారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్రను అధిక మెజార్టీతో గెలిపించాలి: గౌడ సంఘం జేఏసీ

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి ని అధిక మెజార్టీతో గెలిపించాలని గౌడ సంఘాల జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ చిర్ర రాజు గౌడ్,గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ గౌడ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా గౌడ సంఘాల చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ లు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన గౌడ సంఘాల జేఏసీ సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాటాడారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి గౌడ సంఘానికి 30 గుంటల విలువైన భూమి కేటాయించడంతో పాటు భవన నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. అంతే కాకుండా విప్లవ వీరుడు బడుగు బలహీన వర్గాల చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని స్వంత ఖర్చులతో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం లో గౌడల అభివృద్ధి కోసం చెట్టు పన్ను రద్దు, బీమా 5 లక్షలు, నీరా ప్లాంట్ ఏర్పాట్లు, బ్రాందీ షాపుల్లో 15% రిజర్వేషన్, గౌడలకు 50 సంవత్సరాలకే పించిని, గౌడులు ప్రమాదం జరుగుతే తక్షణ సాయం 15 వేలు, ప్రమాదంలో చనిపోతే 25 వేలు అందించడం జరుగు తుందన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ఉన్న గౌడ కులస్తుల 35 వేల ఓట్లు గుండు గుత్తగా గండ్ర వెంకట రమణారెడ్డి కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జేఏసీ నాయకులు జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాటిఅశోక్ గౌడ్, బుర్ర కుమారస్వామి, పులి వేణుగోపాల్, శ్రీహరి, మాటూరి రవీందర్ , ఏలకొండ గణపతి, బుర్ర సదానందం, బుర్ర రాజు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.



హోం ఓటింగ్ ద్వారా 146 మంది ఓటు హక్కు వినియోగం

నవతెలంగాణ-ములుగు

ములుగు నియోజక వర్గంలో హెూం ఓటింగ్ ద్వారా 146 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.ములుగు నియోజకవర్గంలో ఫారం 12 డి కిందసంబంధిత రిటర్నింగ్ అధికారి 80 ఏళ్ల వయసు పైబడ్డ వద్దులు, దివ్యాంగులు, ఎస్సెన్షియల్ ఓటర్లు మొత్తం 152 మంది ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ మంజూరు చేయగామొత్తం 146 మంది ఓటర్లు ఇంటి వద్దనే ఉండి తమ ఓటు హక్కు నియోగించుకున్నారన్నారు. అదేవిధంగా జిల్లాలోని ములుగు నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న పోలింగ్ అధికారులకు, ఇతర పోలింగ్ అధికారులకు జెడ్ పి హెచ్ ఎస్ గర్ల్స్ ములుగులో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రం లో 17 నియోజకవర్గాలకు సంబంధించిన 171 ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు.

ఎన్నికలవేళ.. సర్వసభ్య సమావేశం వాయిదా

నవతెలంగాణ-మహాముత్తారం

మహా ముత్తారం మండలం ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రత్నం సుభద్ర సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. శనివారం ఏర్పాటు చేసిన సర్వ సభ్య సమావేశం మండల ప్రజా ప్రతినిధులు రాకపోవడంతో కోరం లేని కారణంగా సమావేశం వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. తిరిగి సమావేశం ఏర్పాటు చేసే తేదీని ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సమస్యను అధికారుల ముందు ప్రస్తావించి ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాల్సిన ప్రజాప్రతినిధులు హాజరు కాకపోవడంతో వారి చిత్తశుద్ధిని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈసమావేశానికి పెద్ది ఆంజనేయులు ఎంపిడిఓ, డి.శ్రీనివాస్ తహ సిల్దార్, ఎం.శ్రీనివాస్ రావు మండల పంచాయితీ అధికారి, అధికారులు పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్ పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవపూర్

విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మహదేవ్పూర్ మండల కేంద్రంలోని .ఎంపీపీ ఎస్ మహాదేవపూర్ ఎస్సీ కాలనీ మహదేవ్పూర్ పాఠశాలలో పిల్లల కోసం తొలిమెట్టు కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో ప్రతి శనివారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బోధనలో నైపుణ్యాలు నేర్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలను కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్ఎన్ఎస్ఎస్ పిఓ వంగపల్లి పరశురాములు డాక్టర్ శ్రీనివాస్, వి.రమేష్ హెడ్మాస్టర్లు పి.కళ్యాణి తిరుపతి పర్యవేక్షించా





మండలంలో ఫ్లాగ్‌మార్చ్

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి, సూరారం గ్రామాలలో శనివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రానున్నా ఎన్నికల దష్ట్యా మహదేవపూర్ సిఐ కిరణ్ కుమార్, ఎస్సై రాజ్ కుమార్, పలిమెల ఎస్సై తమాషా రెడ్డి, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ , సిబ్బంది తో కలిసి అంబటిపల్లి, సూరారం గ్రామాలలోని అన్ని వీధుల గుండ ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిం చారు. ఇంకా అంబటిపల్లి నుండి సూరారం వరకు కల్వర్టు తనిఖీలు, కవాతు నిర్వహించారు. ఈకార్యక్రమములో మహదేవపూర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కాళేశ్వర దేవస్థానంలో భక్తులకు పాలు పంపిణీ



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపురం మండలంలోనిశ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీకమాసం పురస్కరించుకొని శని త్రయోదశి సందర్భంగా శనివారం దేవాలయంలో భక్తులకు పాలు పంపిణీ చేశారు. పాల పంపిణీ దాత మహాదేవపూర్ ఎస్టీవో జీవన్‌రెడ- రజని దంపతులు పంపిణీ కార్యమ్రంచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు అడప సమ్మయ్య కామిడీ రామ్ రెడ్డి ఆలయ సూపర్డెంట్ బి. శ్రీనివాస్ భక్తులు పాల్గొన్నారు.

సూరారంలో డ్రైడే



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవ్ పూర్ మండలం అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యములో సూరారం గ్రామాన్ని సందర్శించి డ్రై డే కార్య క్రమములో పాల్గొని వారి ఇండ్లల్లో ఉన్న కుండలు, డ్రమ్ములు, గోళాలను పరిశీలించి నిల్వ నీటి గురించి ఆ నీటిలో పెరిగే లార్వా దోమల గురించి ,ఆ దోమకాటు వలన వచ్చే జబ్బులను గురించి ఆ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యకమ్రంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ సిబ్బందితో పోలీస్ కవాతు

నవతెలంగాణ-రేగొండ

గోరుకొత్తపల్లి మండల కేంద్రంతో పాటు చిన్న కోడెపాక, విజయపల్లి, రాజక్కపల్లి, గ్రామాలలో శనివారం రేగొండ ఎస్సై నానిగంటి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో గ్రామాల్లో పోలీస్ కవాతు నిర్వహించారు. సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూఎన్నికల సందర్భంగా గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుట కొరకు, శాంతి భద్రతల పరిరక్షణకై గ్రామాలలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరుగుటకు గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, యువత ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా పోలీస్ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కేంద్ర బలగాలు తదితరులు పాల్గొన్నారు.

ఏడవ వసంతంలోకి ఏఎమ్మార్.. బొగ్గు ఉత్పత్తిలో తాడిచెర్ల ఉపరితల గని



జెన్కో విద్యుత్ సంస్థకు నిరాటంకంగా రవాణా

సామాజిక బాధ్యతగా అభివృద్ధి పనులు

నవతెలంగాణ-మల్హర్ రావు

బొగ్గు ఉత్పత్తి రంగంలో ఏఎమ్మార్ కంపెనీ ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకొని ఆరవ వసంతంలోకి అడుగు పెట్టింది. మారుమూల దండకారణ్యంలో 25 సంవత్సరాల జీవితకాలం నిర్దేశితంగా తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుగా అవతరించి 2017లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించింది. భూపాలపల్లి జిల్లా కేంద్రములో జెన్కో విద్యుత్ థర్మల్ కంపెనీకి ఏఎమ్మార్ బొగ్గు రవాణా చేస్తోంది. రోజు 5 వేల నుంచి, 6వేల టన్నుల బొగ్గు రవాణా చేస్తూ నెల వారిగా 1లక్ష 60వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఐదేళ్లగా నిరాటంకంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేస్తూ చిన్నచిన్న అటాంకాలు మినహా ప్రమాద రహిత కంపెనీగా ముందుకు సాగుతోంది. గని ప్రభావిత గ్రామాల్లో సామాజిక బాధ్యతగా అభివద్ధి పనులు, సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకుంటుంది. ప్రాజెక్టు చుట్టూ మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్నారు.ప్రాజెక్టు అవరణతోపాటు పరిసర ప్రాంతాల్లో ఇప్పటి వరకు సుమారుగా 1.50 లక్షల మొక్కలు నాటి సంరక్షణ బాధ్యత్యలు చేపడు తుంది.2022లో కోవిడ్ 19 విపత్తు సమయంలో కంపెనీ అధికారులు ప్రభావిత గ్రామాల ప్రజలు ,కార్మికులకు, జర్నలిస్టుల నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.కొయ్యూర్ అటవీలో ఉన్న నాగులమ్మ వన దేవత ఆలయానికి వస్తున్న సందర్శకుల సౌకర్యం కోసం ఒక కమ్యూనిటి హాల్, ఆలయ నిర్మాణ అభివద్ధిలో పాలుపంచుకుంది. తాడిచెర్లలో తాగునీటి కోసం బోర్ బావులు,మల్లారం సెంట్రల్ లైటింగ్స్ చేపట్టారు.వైద్య, విద్య రంగాల్లో తమవంతుగా కొంతమంది సిబ్బందిని పెట్టి సామాజిక సేవాలందిస్తున్నారు.

రక్షణతో కూడిన ఉత్పత్తే లక్ష్యం: ప్రభాకర్ రెడ్డి, ఏఎమ్మార్ కంపెనీ హెడ్

తాడిచెర్ల ఓసిపిలో రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నాము.కార్మికుల రక్షనే మాకు ముఖ్యం.నాణ్యతతో కూడిన బొగ్గును వినియోగదారుడి అందించడమే మా లక్ష్యం. సామాజిక సేవా కార్యమాల్లో భాగంగా ప్రభావిత గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కషి చేస్తున్నమని ఏఎమ్మార్ హెడ్ ప్రభాకర్ రెడ్డి,సీనియర్ మేనేజర్ చెంద్రమోగిలి, మైన్ మేనేజర్ కెఎస్ఎన్ మూర్తి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు మానసికొల్లాసానికి కార్మికులకు క్రీడలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేసినట్లుగా తెలిపారు. కార్మికులు అరోగ్యాన్ని కాపాడుకోవడానికి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు.కార్మికుల ఆరోగ్య రక్షణ కోసం త్వరలో యోగ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్మార్ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

భక్తుల కొంగు బంగారం బుగులోని వెంకన్న.. జాతర ప్రారంభం..

నవతెలంగాణ-రేగొండ

కలియుగ వైకుంఠ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి ప్రకతి అందాల నడుమ, ఎత్తైన గుట్టలు ఆహ్లాదకరమైన వాతావరణంలో కొలువుదీరి భక్తుల కొంగుబంగారమయ్యాడు. రెండవ తిరుపతి గా పెరు గాంచి పిలిస్తే పలికే దైవంగా, 'బుగులోని వెంకన్న'గా ప్రసిద్ధుడయ్యాడు. భక్తుల కష్టాలను తీరుస్తూ పూజలందుకుంటున్నాడు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారు పాండవుల గుట్టలలో వెలసిన బుగులోని వెంకన్న జాతర ఆదివారం (నవంబరు 26వ తేదీ)



ప్రారంభమయి. అయిదు రోజులపాటు (డిసెంబర్ 1వ తేదీ వరకు) అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న జాతర సంబర శుభవేళ ఇది.ప్రతి సంవత్సరం కార్తిక మాసం వచ్చిందంటే చాలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అంతటా జాతర సంరంభం ప్రారంభమవు తుంది. భక్తులందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసే బుగులోని వెంకన్న జాగతర ఓ అందమైన ప్రకతి మేళవింపు. కార్తిక పౌర్ణమి రోజు ప్రారంభమయ్యే ఈ జాతరకు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు తరలివస్తారు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఈ జాతరకు అనేకమంది వస్తారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి మేక, ఏనుగు, గుర్రపు ప్రభలను గుట్ట కింద ఉన్న ఇప్పచెట్టు చుట్టూ తిప్పు తారు. ఎంతో ప్రాశస్త్యం ఉన్న ఈ జాతరకు వచ్చిన భక్తులు తమ మొక్కు లు చెల్లించుకుంటారు.

సామాజిక న్యాయం బిజెపితోనే సాధ్యం: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

నవతెలంగాణ-భూపాలపల్లి



సామాజిక న్యాయం బిజెపికి సాధ్యమని, వర్గీకరణ చేయకుండా అడ్డుకున్న కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలను ఈ ఎన్నికల్లో ఓడించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకష్ణ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో హనుమాన్ టెంపుల్ వద్ద అంగడి మైదానంలో బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బిజెపి సంకల్ప సభకు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి అధ్యక్షత వహించగా మందకష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సి ఏబిసిడి వర్గీకరణ బిజెపితోనే సాధ్యమని ఇటీవల కాలంలో హైదరాబాదులో మాదిగల విశ్వరూప సభలో నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణ చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం హైపర్ కమిటీ వేయడం జరిగిందని అందుకే బిజెపికి మద్దతు తెలపడం జరిగిందని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గం అభివద్ధి కావాలంటే మాదిగలకు న్యాయం జరగాలంటే బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న చందుపట్ల కీర్తి రెడ్డికి ఓటు వేసి గెలిపించి అసెంబ్లీకి పంపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కన్నం యుగేందర్, పట్టణ అధ్యక్షుడు సామల మధుసూదన్ రెడ్డి, బిజెపి నాయకులు దొంగల రాజేందర్, ఏడు నూతన నిశిధర్ రెడ్డి, మోరే రవీందర్ రెడ్డి, కోర సుధాకర్, మాజీ జిల్లా అధ్యక్షుడు వెన్నంపల్లి పాపయ్య, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు అంబాల చంద్రమౌళి, బట్టు విజయ్, బుల్లి బాబు అంతడుపుల సురేష్, నాతోపాటు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి బిజెపి నాయకులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి: ఎస్సై సాంబమూర్తి

నవతెలంగాణ-గణపురం

ప్రజలు వారి ఓటును నిర్భయంగా వేయాలని ఎస్సై మచ్చ సాంబమూర్తి కోరారు శనివారం మండలంలోని సిఆర్పిఎఫ్ బలగాలు స్టేషన్ సిబ్బంది తో కలిపి బుద్ధారం. ధర్మారావుపేట. బసవరాజు పల్లి. గ్రామాలలో కవాతు నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. ఓటు హక్కును నిర్భయంగా ఎలాంటి భయం లేకుండా వినియోగించుకోవాలని కోరారు . జార?ండ్ రాష్ట్రం నుండి పోలీస్ స్టేషన్ కు 80 మంది సిఆర్పిఎఫ్ సిబ్బంది వచ్చారని వారిని ఈ ఎలక్షన్ లో ఉపయోగించుకుంటామన్నారు.

ప్రజలు ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి: సిఐ రామ్ నర్సింహారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని భూపాలపల్లి సిఐ రామ్ నర్సింహారెడ్డి సూచించారు. రాష్ట్రంలో ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసులకు పోలీసు సిబ్బందికి సహాయంగా కేంద్ర సాయుధ పోలీసు బలగాలు వచ్చేశాయి. శనివారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాలతో భూపాలపల్లి మండలం గొర్లవీడు, నేరేడుపల్లి గ్రామాల్లో భూపాలపల్లి డిఎస్పి ఏ రాములు ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి సీఐ రామ్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని, ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పాత నేరస్తులను ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా బైండోవర్ చేస్తున్నామని అన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని అన్నారు. ప్రజా స్వామ్యం లో ఓటే అయుధమని ప్రతి ఒక్కరూ ఓటువేయాలన్నారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో ఎస్సైలు శ్రావణ్ కుమార్, సంధ్యారాణి, సివిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కాళేశ్వరం గోదావరి నదికి పూజలు

నవతెలంగాణ-మహదేవపూర్

శ్రీ కాలేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం కాలేశ్వరంలో కార్తీక మాసం పంచరత్నాలు సందర్భాన్ని పురస్కరించుకొని మూడవ రోజు కార్తీక శుద్ధ త్రయోదశి సాయంత్రం .శనివారం మంగళ వాయిద్యాలు వేదమంత్రాలతో దేవస్థానం నుండి బయలుదేరి గోదావరి నది వద్దకు వెళ్లి నదీ హారతి కార్యక్రమం నిర్వహించారు.. అందులో గోదావరి నదిలో త్రిపురారి కృష్ణమూర్తి ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో ఉప ప్రధానార్చకులు శ్రీరాంబట్ల ప్రశాంత్ శర్మ వేద పండితులు బైకుంఠపండా, సుబ్రమణ్య శర్మ అర్చకులు నదీ సర్పహారతి కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తలు అడప సమ్మయ్య కామిడీ రామ్ రెడ్డి, సూపరిండెంట్ బి.శ్రీనివాస్, గ్రామస్తులు భక్తులు, రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బిషప్ తుంబబాలలో 10 సంవత్సరాల వేడుకలు



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని చిన్న రామంచర్ల పరిధి మొండికుంట సమీపంలో బిషప్ తుంబవాల హై స్కూల్ స్థాపించి పది సంవత్సరాలు దిగ్విజయంగా నిర్వహించడంతో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జోసెఫ్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యను అభ్యసించి ప్రగతి సాధించిన విధానాన్ని తల్లిదండ్రులకు తెలియజేశారు. ప్రతి సంవత్సరం పదవ తరగతిలో వందకు వందశాతం ఉత్తీర్ణులై ఈ పాఠశాల నుండి అనేక మంది విద్యార్థులు ఉత్తమ స్థానాలను ఎంచుకుంటున్నారన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన మోస్ట్ రివర్స్ ఉడుముల బాల బిషప్ ఆఫ్ వరంగల్ మాట్లాడుతూ పాఠశాలలు జ్ఞానపీఠాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదాను జయపాల్ డిప్యూటీ మేనేజర్, అగస్టియన్ రెడ్డి,ఇన్నారెడ్డి,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపకూడదు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండల కేంద్రంలోని డిసెంబర్ 1 న ప్రపంచ ఎయిడ్స్ దినం పురస్కరించుకొని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్-స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి వారి సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అవుట్ రిచ్ వర్కర్ సిహెచ్. రమాదేవి పాల్గొని మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపొద్దని, హెచ్ఐవి పై ఇప్పటికే ఎన్నో అపోహలు, అనుమానాలు ఉన్నాయి. శరీర ద్రవాలు అంటే రక్తం, వీర్యం, యోని ద్రవాలు, తల్లి పాలు ద్వారా తప్ప మరేమి ఇతరత్రా హెచ్ఐవి సోకదని ఇప్పటికే నిర్ధారణ అయిందని తెలిపారు. ఎక్కువగా యువత తప్పుడు మార్గంలో నడుచుకుంటున్నారని మత్తుకు బానిసలై చెడు వ్యసనాలు అలవర్చుకుంటున్నారు వివరించారు.దానిలో భాగంగానే విద్యార్థులకు ఎయిడ్స్ పై అవగాహన కొరకై ముగ్గులు-డ్రాయింగ్ పోటీలు నిర్వహించాము. ఎయిడ్స్ సోకే వివిధ రకాల పరిస్థితులు తెలియజేస్తూ బొమ్మలు గీసి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్స్ పాల్ అజీజ్ బేగ్ అధ్యాపకులు నీలా, కృష్ణ ప్రసాద్, బాలకృష్ణ సంస్థ సిబ్బంది సరోజన, జ్యోతి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.లి

బహుజన రాజ్యాధికారం కోసం బీఎస్పీని గెలిపించాలి

నవతెలంగాణ-గార్ల

రాష్ట్రంలో 93 శాతం ఉన్న బడుగు, బలహీన వర్గాలకు చెందిన బహుజనులకు రాజ్యాధికారం రావాలి అంటే ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ఇల్లందు నియోజకవర్గంలో బిఎస్పి పార్టీని ప్రజలు గెలిపించాలని ఆపార్టీ నియోజకవర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్న కోరారు. ఇల్లందు నియోజకవర్గ బిఎస్పీ అసెంబ్లీ అభ్యర్థి బాధావత్ ప్రతాప్ నాయక్ విజయాన్ని కోరుతూ శనివారం మండలంలోని రాంపురం, ముల్కనూరు, సత్యనారాయణ తదితర గ్రామ పంచాయతీలలో కరపత్రాలు పంచుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచరణ సాధ్యం కానీ హామీలతో బిఆర్ ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు వస్తున్నాయని ప్రజలు మోసపూరిత వాగ్దానాల మత్తులో పడి తమ ఓట్లను దుర్వినియోగం చేసుకోవద్దని కోరారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా హక్కులను కాపాడాలి అంటే బహుజన రాజ్యాధికారం కచ్చితంగా అవసరమని ఆ దిశగా బిఎస్పి పార్టీ కృషి చేస్తుందని ఇల్లెందు నియోజక వర్గ ప్రజలు ఏనుగు గుర్తుపై ఓటు వేసి ప్రతాప్ నాయకుని గెలిపించాలని కోరారు.ఈ ప్రచారంలో అ పార్టీ శ్రేణులు చంటి, రమేష్, నరేష్, వాక్య తదితరులు ఉన్నారు.

గౌరమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కొత్తపేట గ్రామపంచాయతీ అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన కాంపాటి గౌరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల వైస్ ఎంపీపీ తాత గణేష్ వారి కుటుంబానికి 5,000 రూపాయల నగదు, 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 14 వ వార్డు మెంబర్ పుల్లూరు సుధాకర్, గంధంపల్లి కొత్తపేట గణేష్ యువసేన సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన

నవతెలంగాణ-నెల్లికుదురు

బాలల హక్కులు రక్షణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా మహిళా సాధికారత కేంద్రం జస్ట్రడరల్ స్పెషలిస్ట్ నలమాస అరుణ తెలిపారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో అనే కార్యక్రమం పై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండరల్ స్పెషలిస్ట్ నలమాస అరుణ మాట్లాడుతూ బాలల హక్కుల గురించి విద్యార్థినులకు తెలియజేశారు. బాలికలు వాళ్ళకి ఉన్న హక్కులను సద్వియోగము చేసుకోవాలని కోరినట్లు తెలిపారు.నేడు అమ్మాయిలకు రక్షణ కరువైందని అన్నారు. వారి పట్ల లింగ వివక్షత చూపుతున్నారని అన్నారు. అలా కాకుండా అమ్మాయిలను కూడా అబ్బాయిలతో సమానంగా చూడాలని చెప్పారు. పిల్లలు మంచి పోషకాహారం తీసుకొని భవిష్యత్తు లో పిల్లలు గొప్పగా ఎదగాలని తెలియజేశారు.

బాల్య వివాహాలు గురించి, పిల్లల అక్రమ రవాణా గురించి క్లుప్తంగా వివరించారు. బాలికలకు ఏదైనా సమస్య వచ్చినట్లయితే మరియు వారు ప్రమాదంలో ఉన్న సమయంలో హెల్ప్ లైన్ నంబర్స్ 1098,181,100,1930 ఫోన్ చేసి తెలుపవచ్చు. అనంతరం ఇందులో బాగముగా అమ్మాయిలకి శానిటరి నాప్కిన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తాత్కాలిక ప్రధాన ఉపాధ్యాయుడు సంపత్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంధ్యారాణి, రాకేష్‌లు తదితరులు పాల్గొన్నారు.

అవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపెడతా...

- చేపల మార్కెట్ కట్టించే బాధ్యత తీసుకుంటా
- ప్రతీ ఒక్కరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటా
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మనకు నిత్యం అందుబాటులో ఉండి సాయపడే పార్టీ, ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని,ఎవరో ఎదో చెప్పారని, ఎటో వైపు ఓటేస్తే ఆగమైపోతామని, కారు గుర్తుకు ఓటేసి తనకుఅవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపెడతానని బీఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. శనివారం నియోజక వర్గ కేంద్రంలో ముదిరాజుల కుల దైవం పెద్దమ్మ ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం దళిత వాడల్లో తన కూతుర్లతో కలిసి గడప గడపకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూముదిరాజుల జీవన ఆధారమైన రిజర్వాయర్లో మురికి కంప చెట్లు, తుప్పలను తొలగిస్తేనే చేపలు పట్టుకొనుటకు వీలుగా ఉంటుందన్నారు. మత్తడి పడుతుందని వందల చేపలులభ్యమవుతున్నాయని, తద్వారా చేపలు బయటకి పోకుండా ఇనుప వలను ఏర్పాటు చేస్తానన్నారు. ఉపాధి కల్పన దిశగా స్థానికంగా చేపల మార్కెట్టును ఏర్పాటు చేసేందుకు తాను బాధ్యతతే, అనుమానం అవసరం లేదన్నారు. మహిళా కమ్యూనిటీ భవనం నిర్మిస్తానని హామీ ఇచ్చారు. స్వరాష్ట్ర ఏర్పాటు అనంతరం సీఎం కేసీఆర్ నాయకత్వంలో ముదిరాజులకు ఉపాధి కల్పించాలని ఉద్దేశ్యంతో రిజర్వాయర్లలో చెర్లు, కుంటల్లో నీళ్ల నింపి, చక్కగా చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ముదిరాజులకు చాలా గ్రామాల్లో కమ్యూనిటి భవనాలు, పెద్దమ్మ ఆలయాలకు సాయపడ్డానని అన్నారు. నేను మీవాన్ని... మీతో కలిసుండే వాడిని.. మీలో ఓ కుటుంబ సభ్యునిగా ఉండేవాడనని, ప్రజలందరూ నిండు మనస్సుతో ఆశీర్వదించి, కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని, రానున్న ఐదేండ్లు తనతో సేవ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బెలిదే వెంకన్న, మండల అధ్యక్షులు మాచర్ల గణేష్, నీల గట్టయ్య, బూర్ల శంకర్, గోనెల వెంకన్న, మునిగెల వెంకటేశ్వర్లు, పెసరు సారయ్య, మునిగెల రమేష్, కుమారస్వామి,బూర్ల శ్రీనివాస్, రాజు, తిరుపతి, పొన్న రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

మాదిగలంతా కడియం వైపే... ఉన్నారు

నియోజక వర్గంలోని మాదిగలంతా కడియం వైపే... ఉన్నారని బీఆర్ఎస్ నాయకులు మాదాసు వెంకటేష్ అన్నారు. శుక్రవారం ఆయన నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్‌ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఆరు గారెంటీలు అమలు చేస్తారన్న నమ్మకం ప్రజల్లో లేదన్నారు. ఇటీవల ప్రభుత్వంగా ఏర్పడ్డ కర్ణాటక రాష్ట్రంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థికడియం శ్రీహరి అన్ని వర్గాలకు మేలు చేసే నిజాయితీ గల నాయకుడని అన్నారు. కారు గుర్తుకు ఓటేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ నీరటి ప్రభాకర్, సింగపురం జగన్, జీడి రమేష్, ప్రసాద్, ఫాతి కుమార్, మాతంగి అశోక్, రమేష్, రాజ్ కుమార్, శ్రీనాథ్, త్రిశూల్, మహేందర్, శ్రీనివాస్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు అదనంగా ఉండాలి

- ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

దివ్యాంగులకు ప్రత్యేక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినందున అదనపు సౌకర్యాలు ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక ఆదేశించారు. శనివారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయంలో నవంబర్ 30వ తేదీ పోలింగ్ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లతో పాటు పోలింగ్ విధుల నిర్వహణకు ఈనెల 29వ తేదీన కేంద్రాలకు చేరుకుంటున్న అధికారులకు సిబ్బందికి చేపట్టవలసిన ఏర్పాట్లపై ఎంపీడీవోలతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో ఐదు మోడల్ పోలింగ్‌స్టేషన్లో మరో ఐదు మహిళ పోలింగ్ కేంద్రాలతో పాటు దివ్యాంగులకు కూడా ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మోడల్ పోలింగ్ కేంద్రాలను అందంగా అలంకరించాలని ఆకర్షణీయంగా ఉండాలన్నారు. సాధారణ పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ర్యాంపు వీల్ చైర్ వంటి సౌకర్యాలు ఉంటాయని దివ్యాంగుల పోలింగ్ కేంద్రంలో అదనంగా మరొక వీల్ చైర్ ఏర్పాటు చేయాలని అలాగే రైలింగ్ ఉన్న ర్యాంపుల పోలింగ్ కేంద్రాన్ని ఎంపిక చేయాలన్నారు. ఈనెల 29వ తేదీన పోలింగ్ అధికారులు పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారని ఒకరోజు బస చేయాల్సి ఉన్నందున సమస్యలు తలెత్తకుండా పాఠశాలలో కానీ గ్రామపంచాయతీలో గాని వసతులు కలిగిన ప్రభుత్వ భవనాన్ని ఏర్పాటు చేయవలసి ఉంటుందన్నారు. పోలింగ్ అధికారులు తమ పోలింగ్ సామాగ్రితో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి లంచ్ అయిన తర్వాతనే బయలుదేరుతారని పోలింగ్ కేంద్రాలకు చేరుకునే అధికారులకు టితోపాటు డిన్నర్ ఇవ్వాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకునే అధికారులకు సిబ్బందికి సహాయకారిగా ప్రతి లొకేషన్‌లో ఒకరు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రం 100 మీటర్ల మార్కు పంచాయతీ సెక్రెటరీతో కలిసి ఏర్పాటు చేయాలని 144 సెక్షన్ అమల్లో ఉంటుందని చెప్పారు. ఓటర్లకు ఓటర్ హెల్ప్ లైన్ బూతు ఏర్పాటు చేస్తున్నందున బిఎల్ఓతో పాటు ఆశ ఏఎన్ఎంలు అందుబాటులో ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఉంటాయని అలాగే బయట కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాలలో తప్పనిసరిగా ట్యూబ్ లైట్లనే వినియోగించాలని సీలింగ్ ఫ్యాన్లు తప్పనిగా సరిగా పనిచేయాలని సీలింగ్ ఫ్యాన్లకు అందుబాటులో లేని చోట స్టాండింగ్ ఫ్యాన్లు ఏర్పాటు చేయాలన్నారు.జిల్లాలో డోర్నకల్ మహబూబాబాద్ నియోజకవర్గాలలో 345 లోకేషన్లలో 539 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జెడ్పిసిఈఓ రమాదేవి, వెబ్ కెమెరాస్ నోడల్ అధికారి సురేష్, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

ఈ నెల 26, 27న అందుబాటులో పోస్టల్ బ్యాలెట్...

ఈనెల 26, 27 తేదీలలో కూడా పోస్టల్ బ్యాలెట్ స్వీకరించేందుకు ఫెసిలిటేషన్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు.ఉద్యోగులు తమ ఓటును వినియోగించుకునేందుకు డోర్నకల్లు నియోజకవర్గంలోని మరిపెడ, మహబూబాబాద్ నియోజకవర్గంలోని ఆర్వో కార్యాలయంలో ఈ ఫెసిలిటేషన్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయన్నారు. 26 ఆదివారం ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ప్రత్యేకంగా అవకాశం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. 27నాకూడా ఫెసిలిటేషన్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

కొమ్మూరికి మద్దతు తెలిపిన టీడీపీ నేతలు

నవతెలంగాణ-తరిగొప్పుల

జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పలు గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని కలిసి ఎన్నికల్లో మద్దతిస్తున్నట్లు కొమ్మూరికి తెలిపారు. మద్దతిచ్చిన టీడీపీ నాయకులకు ఎమ్మెల్యే కొమ్మూరి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంకంరాజు, తాళ్లపల్లి రాజు, జాన్నగొని యాదయ్య,గాలి వెంకటేష్, బాబు, కండరాపు యాదగిరి, అంకం మధు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-లింగాలగణపురం

మండల కేంద్రంలో యూత్ నాయకులు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో స్వచ్ఛందంగా గ్రామ శాఖ అధ్యక్షుని ఆధ్వర్యంలో చేరారు. శనివారం జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్వర్ రెడ్డి కండువాకప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు శివకుమార్, సర్పంచ్‌లు విజయమనోహర్, భాస్కర్, నాయకులు, అనిల్, సంపత్, దీలిప్ రెడ్డి, మోహన్, ఆంజనేయులు, రాజారవీందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి విస్తృత ప్రచారం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్ల రాజేశ్వర్ రెడ్డి గెలుపు కోసం మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు బాలరాజు ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజలకు వివరించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, కొత్తపల్లి కాష్పతి, రాజు, మహేందర్త, తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం అభ్యర్థి గెలుపు కొరకు విస్తృత ప్రచారం..

నవతెలంగాణ-బచ్చన్నపేట



సిపిఎం పార్టీ అభ్యర్థి నూకు కనకారెడ్డి గెలుపు కోసం మండలంలోని సిపిఎం నాయకులు విస్తృత ప్రచారం శనివారం మండలం వీఎస్ఆర్ నగర్, కట్కూర్, కొడవటూర్, బసిరెడ్డిపల్లిలో సీపీఎం పార్టీ తరపున ఇంటింటా ప్రచారంలో మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ సీఐటీయూ మండల కార్యదర్శి అన్నబోయిన రాజు, మండల కమిటీ సభ్యులు రామగల్ల అశోక్, భూ పోరాట కమిటీ సభ్యులు పర్వతం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.